Sugar Free
Fitearly
రెండుపూటలా సేవించండి.
శక్తివంతంగా జీవించండి.
వివరములకు
8247526179
డీలర్లు కావలెను.

VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM
Postal License No. VSP / 96/ 2021 - 23
visit: www.visakhasamacharam.com

విశాఖ సమాచారమ్

RNI No.52722/90 సంపుటి : 32 సంచిక : 208 విశాఖపట్నం, 31 మే 2023 బుధవారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00

Sugar Free
Fitearly
రెండుపూటలా సేవించండి.
శక్తివంతంగా జీవించండి.
వివరములకు
8247526179
డీలర్లు కావలెను.

ప్రపంచ దేశాల నేతలకు మార్గదర్శిగా మోదీ

వంద దేశాలకు కోవిడ్ మందులు అందించాం
తీవ్రవాద చొరబాట్లను అరికట్టాం

ప్రపంచ దేశాల నేతలకు బాస్‌లా మోడీ మారారని అన్నారు బీజేపీ రాజ్య సభ సభ్యులు జీవీఎల్ నరసింహారావు. 2014లో బలహీనమైన దేశాల జాబితాలో భారత్ ఉండేదని మోడీ నాయకత్వంలో ప్రపంచంలో ఐదవ బలమైన దేశంగా ఎదిగిందని తెలిపారు. నరేంద్ర మోడీ తొమ్మిదేళ్ళ పాలన సుభిక్షంగా సాగిందన్న ఆయన.. అరు న్నర దశాబ్దాలలో భారతదేశంలో ఎన్నో అద్భుత విజయాలను మోడీ ప్రభుత్వం సాధించిందని తెలిపారు. కరోనా సమయంలో ఆత్మ నిర్భర భారత్ ద్వారా మన సత్తా చూపించామన్న ఆయన ప్రపంచానికి మేడ్ ఇన్ ఇండియా వాక్సిన్ అందించామని గుర్తుచేశారు.

మొబైల్ ఫోన్‌ల తయారీలో ప్రపంచంలో రెండవ దేశంగా భారత్ ఎదిగిందన్నారు జీవీఎల్.. కోవిడ్ సమయంలో వంద దేశాలకు

(మిగతా 2లో)

విజయవంతంగా రాజ్‌నాథ్ నైజీరియా పర్యటన

విజయవాడ, (సీఐబీ): అబుజాలో భారత హైకమిషన్ ఇచ్చిన విందు కార్యక్రమంలో పాల్గొన్న రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, నైజీరియాలోని ప్రవాస భారతీయులతో సంభాషించారు. నైజీరియాలోని లాగోస్ వంటి ఇతర నగరాల నుంచి కూడా ప్రవాస భారతీయులు ఆ కార్యక్రమానికి హాజరయ్యారు.

భారత ఆర్థిక వ్యవస్థలో వేగవంతమైన విస్తరణ, కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న అభివృద్ధి కారక చర్యల కారణంగా ప్రపంచ వేదికపై భారతదేశానికి పెరుగుతున్న ప్రాముఖ్యత గురించి రక్షణ మంత్రి మాట్లాడారు. విదేశాలలో పెరుగుతున్న ప్రవాస భారతీయుల హోదాల గురించి మంత్రి ప్రస్తావించినప్పుడు అందరు ఆనందంతో పొంగిపోయారు. నైజీరియాలో భారతీయులు అందించిన సానుకూల సహకారాన్ని ప్రశంసించిన మంత్రి, భారత జెండాను అలా ఎగరనిస్తూనే ఉంటారన్న విశ్వాసం వ్యక్తం చేశారు.

భారతదేశ స్వయంసమృద్ధికి కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యత గురించి రక్షణ మంత్రి వివరించారు. 'మేక్ ఇన్ ఇండియా, మేక్ ఫర్ ది వరల్డ్' లక్ష్యాన్ని సాధించే దిశగా, ఇటీవలి సంవత్సరాల్లో రక్షణ రంగ ఎగుమతుల్లో సాధించిన గణనీయమైన ప్రగతి గురించి చెప్పారు. ప్రత్యర్థుల నుంచి వచ్చే ఎలాంటి ముప్పునైనా సమర్థవంతంగా ఎదుర్కోవడంలో భారత సాయుధ బలగాలకున్న సామర్థ్యాలను కూడా ఆయన ప్రశంసించారు.

ఆ తర్వాత, భారత హైకమిషనర్ ఏర్పాటు

(మిగతా 2లో)

టీడీపీ మేనిఫెస్టో చూసి
వైసీపీ నేతల బెంబేలు
ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): టీడీపీ మేనిఫెస్టో చూసి వైసీపీ నేతలు అసూయ పడుతున్నారని, బెంబేలెత్తుతున్నారని విశాఖ ఉత్తరం ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు.. మంగళవారం ఉదయం నగరంలోని టీడీపీ జిల్లా కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. టీడీపీ: మేనిఫెస్టోపై సర్వత్రా హర్షం వ్యక్తం అవుతుందన్నారు. మేనిఫెస్టో తయారికి ఓ కమిటీ ఉంటుందని, అందరి సూచనలతోనే రూపుదిద్దుకుంటుందని తెలిపారు. మరికొన్ని అంశాలతో మరో మేనిఫెస్టో కూడా ప్రకటించనున్నట్టు చెప్పారు. మేనిఫెస్టోలోని ఆరు అంశాలు సూపర్ సిక్స్ లాంటివని అన్నారు. సీపీఎస్ రద్దు చేస్తానని జగన్ హామీ ఇచ్చి ఉద్యోగులను మోసం చేశారని విమర్శించారు. ప్రత్యేక హోదా కోసం కేంద్రం మెడలు వంచుతానని చెప్పి, ఢిల్లీకి వెళ్లిన ప్రతిసార జగన్ మెడలు వంచుతున్నారని ఎద్దేవా చేశారు. సంపూర్ణ మద్యపాన నిషేధంపై మాట తప్పి మడమ తిప్పాడన్నారు. పేదలకు ఇళ్లు నిర్మించి ఇస్తామని ఇవ్వలేదని, రైల్వే జోన్ గాలికి వదిలేసి, పోలవరం ప్రాజెక్టు పూర్తి చేయలేకపోయారని అన్నారు. సన్నబియ్యం ఇస్తానని చెప్పి అధికారంలోకి వచ్చాక, అనలేదని మాయ మాటలు చెప్పడం తగదన్నారు. ప్రజా వేదిక కూల్చివేసి అధికారం ప్రారంభించారని, జగన్ ను నమ్మి పరిస్థితుల్లో ప్రజలు లేరన్నారు. సమావేశంలో మాజీ ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు, ఉత్తర నియోజకవర్గం ఇన్చార్జి చిక్కాల విజయబాబు, పార్లమెంట్ పార్టీ రెడ్డి జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

సుజనా చౌదరికి చెందిన మెడికల్ కాలేజీ గుర్తింపు రద్దు చేసిన మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా

భారతీయ జనత పార్టీ సీనియర్ నాయకుడు, కేంద్ర మాజి మంత్రి సుజనా చౌదరికి బిగ్ షాక్ తగిలింది. ఆయనకు చెందిన మెడికల్ కాలేజి గుర్తింపు రద్దయినట్లు తెలుస్తోంది. మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఈ మేరకు ఉత్తర్వులను జారీ చేసినట్లు సమాచారం. ఈ విద్యా సంవత్సరంలో ఈ వైద్య కళాశాలలో సీట్లను భర్తీ చేయకూడదని ఆదేశించినట్లు చెబుతున్నారు.

సుజనా చౌదరికి చెందిన వైద్య కళాశాల మెడిసిటీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్. మేడ్చల్ జిల్లాలోని ఘన్‌పూర్‌లో ఉంది ఇన్‌స్టిట్యూట్. 2002లో దీన్ని ఏర్పాటు చేశారు. అదే సంవత్సరాన్ని ఇయర్ ఆఫ్ ఇన్‌స్పెక్షన్‌గా నిర్ధారించారు. ట్రస్టీ రూపంలో దీన్ని నిర్వహిస్తోంది ఆ వైద్య కళాశాల యాజమాన్యం. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో విజయవాడలోని ఎన్టీ రామారావు హెల్త్ యూనివర్శిటీ ఆధీనంలో కొనసాగింది.

రాష్ట్ర విభజన తరువాత వరంగల్‌లోని కాళోజీ నారాయణ రావు హెల్త్ యూనివర్శిటీ పరిధిలోకి చేరింది. ప్రతి విద్యా సంవత్సరంలో మొత్తంగా 150 సీట్లను భర్తీ చేసుకోవడానికి వీలు ఉంది. ఈ ఇన్‌స్టిట్యూట్ ఇన్ టేక్ 150. 2002 నుంచి 2017 వరకు ప్రతి విద్యా సంవత్సరంలో 100 సీట్లను భర్తీ చేసుకోవడానికి అనుమతి ఇచ్చింది మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా.

2017 ఫిబ్రవరిలో మెడిసిటీ మెడికల్ కాలేజ్ సీట్ల సామర్థ్యం పెరిగింది. 100 సీట్లకు అదనంగా మరో 50 సీట్లను మంజూరు చేసింది ఎంసీఐ. డిగ్రీ కింద ఈ 50 సీట్లను కూడా ఈ ఇన్‌స్టిట్యూట్‌కు మంజూరు చేసింది. ఇప్పుడు తాజాగా ఈ ఇన్‌స్టిట్యూట్ గుర్తింపును రద్దు చేసినట్లు ఎంసీఐ ప్రకటించినట్లు తెలుస్తోంది. నేషనల్ కౌన్సిల్ యాక్ట్- 2019లోని 26 క్లాజ్ ప్రకారం ఈ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం.

ఈ విద్యా సంవత్సరం నుంచే

(మిగతా 2లో)

పారిశుధ్య పనులపై కమిషనర్ విస్తృత తనిఖీలు

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): నగరంలో పారిశుధ్య నిర్వహణపై నిర్లక్ష్యం వహించకుండా ప్రధాన రహదారులతో పాటు వీధి రహదారులను శుభ్రంగా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని జీవీఎంసి కమిషనర్ సి ఎం సాయి కాంత్ వర్మ పేర్కొన్నారు. మంగళవారం ఆయన క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా నగర పరిధిలోని వీఐపీ రోడ్డు, మెడికవరు జంక్షన్ నుండి జూ పార్కు వరకు, ఎండాడ నుండి ఋషికొండ జంక్షన్ వరకు పారిశుధ్య పనులను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వీఐపి రోడ్డు, మెడికవర్ నుండి ఎండాడ వరకు పారిశుధ్య పనులు సరిగా నిర్వహించడం లేదని, ప్రధాన రహదారుల వద్ద చెత్త అధికంగా కనిపిస్తుందని, వెంటనే పారిశుధ్య కార్మికులచే ప్రధాన రహదారులపై ఉన్న చెత్తను శుభ్రం చేయించాలన్నారు. ఎండాడలో ఉన్న ప్రజా మరుగుదొడ్లను పరిశీలించి వాటి నిర్వహణను అడిగి తెలుసుకున్నారు.

ఎండాడ చెరువు చుట్టూ ప్రహరీ నిర్మించాలని, చెరువు చుట్టూ 42 లైట్లు క్రమబద్ధీకరించాలని, చెరువు పై ఉన్న ఆక్రమణలను తొలగించాలని స్థానిక వాకర్ అసోసియేషన్ సభ్యులు కమిషనర్ దృష్టికి తీసుకురాగా కమిషనర్ స్పందిస్తూ పరిశీలిస్తామన్నారు. ఎండాడ జంక్షన్ నుండి ఋషి కొండ జంక్షన్ వరకు పారిశుధ్య పనులు సరిగా నిర్వహించలేదని శానిటరీ ఇన్స్పెక్టర్ ను పిలిచి వెంటనే పారిశుధ్య కార్మికులచే శుభ్రం చేయించాలని ఆదేశించారు.

రాగల 24 గంటల్లో ఏపీలో భారీ వర్షాలు

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): కోస్తా జిల్లాల్లో రాగల 24 గంటల్లో భారీ వర్షాలు కురిసే అవకాశముందని విశాఖ వాతావరణ కేంద్రం వెల్లడించింది. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో మంగళవారం ఒక్కసారిగా వాతావరణం మారిపోయింది. ఈదురు గాలులతో కూడిన వర్షం కురిసింది.

రాజోలు మండలం తాటిపాకలో కొబ్బరి చెట్టుపై పిడుగు పడింది. ఏలూరు జిల్లాలో పలు చోట్ల ఈదురు గాలులతో వర్షం పడింది. నెల్లూరు నగరంలో గాలివాన బీభత్సం సృష్టించింది.

జపనీస్ లాంగ్వేజ్ కోర్స్ బలోపేతానికి కృషి

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ఆంధ్ర విశ్వవిద్యాలయం ద్వారా అందిస్తున్న జపనీస్ లాంగ్వేజ్ కోర్స్ బలోపేతానికి మరిన్ని చర్యలు చేపట్టనున్నట్లు వీసీ ఆచార్యపీ.వి.జి.డి. ప్రసాద్ రెడ్డి తెలిపారు. ఆదికవి నన్నయ యూనివర్శిటీ మాజీ ఉపకులపతి ఆచార్య ఎం.జగన్నాథరావుతో కలిసి జపాన్ కు చెందిన తోబా కంపెనీ వైస్ ప్రెసిడెంట్ పీ.ఎం.బాలాజి మంగళవారం ఏయూ వీసీ ఆచార్య ప్రసాద్ రెడ్డిని

(మిగతా 2లో)

సమ్మర్ కోచింగ్ క్యాంపులను అకస్మిక తనిఖి చేసిన నగర మేయర్

అరిలోవ, (విశాఖ సమాచారమ్): మహా విశాఖపట్నం నగర పాలక సంస్థ పరిధిలో నిర్వహిస్తున్న సమ్మర్ కోచింగ్ క్యాంపులను నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి అకస్మాతనికి నిర్వహించారు. మంగళవారం అమె రెండవ జోన్ పరిధిలోని తోటగరువు జడ్పీ హైస్కూల్, పాత అరిలోవ జీవీఎంసీ కళ్యాణ్ మండపం, సెంట్ అన్స్ హై స్కూల్, డ్రైవర్స్ కాలనీలలో నిర్వహిస్తున్న సమ్మర్ కోచింగ్ క్యాంపులను అకస్మికంగా పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆమె సమ్మర్ కోచింగ్ క్యాంపు లలో ఏ ఏ క్రీడలకు విద్యార్థులకు కోచింగ్ ఇస్తున్నారు, విద్యార్థులు ఎంతమంది పాల్గొంటున్నారు, వారికి అందించే డైట్ మెడలైన అంశాలను క్రీడల్లో పాల్గొన్న విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా

(మిగతా 2లో)

నేడు జేఎన్ టియూకే 9వ స్నాతకోత్సవం

56మందికి బంగారు పతకాల బహుకరణ
గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ రాక.
వ్యాపారవేత్త చలమలశెట్టి అనిల్ కు గౌరవ డాక్టరేట్ ప్రదానం

కాకినాడ, (విశాఖ సమాచారమ్): జవహర్ లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వ విద్యాలయం కాకినాడ 9వ స్నాతకోత్సవం బుధవారం జేఎన్టీయూకే ప్రాంగణంలో జరుగనుందని ఉపకులపతి డా. జివిఆర్ ప్రసాదరాజు వెల్లడించారు. మంగళవారం జేఎన్టీయూకే సెనేట్ హాలులో ఆయన విలేకరులతో మాట్లాడుతూ వర్సిటీ కులపతి, రాష్ట్ర గవర్నర్ ఎస్. జస్టిస్ అబ్దుల్ నజీర్ ముఖ్య అతిథిగా విచ్చేస్తున్నారన్నారు. శాంతా బయోటెక్నిక్ మాజీ ఎండీ డా.కె.ఐ. వరప్రసాద్ రెడ్డి స్నాతకోత్సవ ఉపన్యాసం ఇస్తారన్నారు. ముఖ్యఅతిథి చేతుల మీదుగా గ్రీన్ కో గ్రూప్స్ సీఈవో చలమల శెట్టి అనిల్ కు గౌరవ డాక్టరేట్ ఇవ్వబడుతుందన్నారు. ఉదయం 11గంటల నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు స్నాతకోత్సవం జరుగుతుందన్నారు. అలాగే పైలాన్ ఆవిష్కరణ ఉంటుందన్నారు.8వ స్నాతకోత్సవం గత ఏడాది మార్చి 9న

(మిగతా 2లో)

(మొదటి పేజీ తరువాయిలు)

ప్రపంచ దేశాల నేతలకు మార్గదర్శిగా మోదీ

మందులు అందించిన ఘనత మోదీ ప్రభుత్వానిదేనన్నారు జీవీఎల్. రెండున్నరేళ్లలో పార్లమెంట్ ఉభయ సభల భవనాలను నిర్మించిన చరిత్ర మోదీ నాయకత్వానిది.. పది కోట్ల మందికి ఉచితం గా గ్యాస్ కనెక్షన్ లు ఇచ్చాం.. రాబోయే ఎన్నికల్లో బీజేపీ భారీ మెజారిటీ ఖాయం అన్నారు..

తీవ్రవాద చొరబాట్లు దాడులను మోదీ ప్రభుత్వం అరికట్టిందని జీవీఎల్ తెలిపారు.తొమ్మిదేళ్ళ లో 74 కొత్త ఐర్పోర్ట్ లను నిర్మించి... 55 వేల కోట్ల రూపాయల నరగ నిధులను ఆంధ్ర ప్రదేశ్ కు ఇచ్చాం.. 22 లక్షల ఇళ్లు మంజూరు చేయడం జరిగింది.చారిత్రాత్మక పార్లమెంట్ భవన ప్రారంభానికి రాజకీయ పార్టీల నేతలు రాక పోవడం వాళ్ళ సంకుచిత మనసును తెలియ జేస్తుందని మందిపడ్డారు బీజేపీ ఎంపీ జీవీఎల్ నరసింహారావు.

విజయవంతంగా రాజ్‌నాథ్ నైజీరియా పర్యటన

చేసిన ఎందులో శ్రీ రాజ్‌నాథ్ సింగ్ పాల్గొన్నారు. నైజీరియా ప్రధాన న్యాయమూర్తి, రక్షణ శాఖ మంత్రి సహా నైజీరియన్ ప్రముఖులతో సంభాషించారు.

నైజీరియా అధ్యక్షుడు బోలా టినుబు ప్రమాణ స్వీకారోత్సవానికి హాజరయ్యేందుకు శ్రీ రాజ్‌నాథ్ సింగ్ అబుజాలో పర్యటిస్తున్నారు. నైజీరియాలో 50,000 మందికి పైగా భారతీయులు నివసిస్తున్నారు. నైజీరియాలో ఉన్న అతి పెద్ద కంపెనీల్లో భారతీయులు నిర్వహిస్తున్న సంస్థలు, వ్యాపారాలు కూడా ఉన్నాయి.

సుజనా చౌదరికి చెందిన మెడికల్ కాలేజీ గుర్తింపు రద్దు చేసిన మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా

అడ్మిషన్లను నిలిపివేయాలంటూ ఉత్తర్వులను జారీ చేసింది. దీనికి గల కారణాలు స్పష్టంగా తెలియరావట్లేదు. దీనితో త్వరలోనే కాళోజీ నారాయణ రావు మెడికల్ యూనివర్శిటీ లేదా మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఓ ప్రకటన విడుదల చేయవచ్చని తెలుస్తోంది. ఈ గుర్తింపు రద్దు కావడం వల్ల తెలంగాణ 100 మెడికల్ సీట్లను కోల్పోయిందనే అభిప్రాయాలు ఉన్నాయి. వాటిని ఇతర మెడికల్ ఇన్‌స్టిట్యూట్లలో సర్దుబాటు చేయొచ్చనే అంచనాలు లేకపోలేదు.

జపనీస్ లాంగ్వేజ్ కోర్స్ బలోపేతానికి కృషి

మర్యాదపూర్వకంగా కలిశారు. విద్యార్థుల ద్వారా ఆంధ్ర యూనివర్శిటీలో స్టార్ట్ ప్ , ఇన్నోవేషన్ కల్చర్ వేగంగా అభివృద్ధి చేస్తున్న నేపథ్యంలో జపనీస్ లాంగ్వేజ్ లో శిక్షణ అవసరమని వీసీ అభిప్రాయపడ్డారు. పీ.ఎం. బాలాజీ కు జపాన్ ప్రతినిధులతో సత్సంబంధాలు ఉన్న నేపథ్యంలో ఏయూలో జపాన్ లాంగ్వేజ్ శిక్షణకు ఒక సర్టిఫికెట్ కోర్సు అందుబాటులోకి తెచ్చేలా సహకారం అందించాలని విసి ప్రసాద్ రెడ్డి కోరారు. దీనికి సమ్మతి తెలియజేసిన బాలాజీ అనుగుణంగా ప్రణాళిక సిద్ధం చేస్తామన్నారు.

సమ్మర్ కోచింగ్ క్యాంపులను అకస్మిక తనిఖీ చేసిన నగర మేయర్

మాట్లాడుతూ మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ ప్రతి ఏడాది విద్యార్థుల కొరకు సమ్మర్ కోచింగ్ క్యాంపులు నిర్వహించడం జరుగుతుండని, నగర పరిధిలో 333 సమ్మర్ కోచింగ్ క్యాంపులు నిర్వహించడం జరుగుతుండని, ఇందులో దాదాపు పదివేల మంది విద్యార్థులు పాల్గొంటున్నారని తెలిపారు. బాస్కెట్బాల్, వాలీబాల్, కబడ్డీ, యోగా, కోకో, క్రికెట్, బాక్సింగ్ లాంటి 33 ఆటలకు తర్ఫీదు ఇస్తున్నారన్నారు. విద్యార్థుల కొరకు అందించే డైట్ ను పరిశీలించి, బిస్కెట్ ప్యాకెట్లు, మిల్క్, ఉడకబెట్టిన కోడిగుడ్డు, రాగిసంకటిలను పరిశీలించారు. ఈ వేసవి శిక్షణ శిబిరంలో విద్యార్థులు ఉత్సాహంగా అధిక సంఖ్యలో పాల్గొంటున్నారని సంతృప్తి వ్యక్తం చేస్తూ క్రీడల వలన విద్యార్థులలో మానసిక ఉల్లాసముతో పాటు శారీరక ఎదుగుదల, ఆత్మస్థైర్యంతో పాటు శారీరక దారుఢ్యం లభిస్తుందని, విద్యార్థులు విద్యతోపాటు ఏదో ఒక క్రీడలో కూడా రాణిస్తారన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు కూడా విద్యార్థులు క్రీడల్లో పాల్గొనే విధంగా చూడాలన్నారు. విశాఖ నగరంలో ఎంతోమంది క్రీడాకారులు జాతీయ అంతర్జాతీయ స్థాయిలలో ఆడారని, అలాగే ఈ శిక్షణా శిబిరాలలో శిక్షణ పొందుతున్న విద్యార్థులు కూడా జాతీయ అంతర్జాతీయ స్థాయిలో పోటీలలో పాల్గొని విశాఖ కీర్తిని పెంపొందించాలని తద్వారా గేమ్స్ లో రాణించిన వారికి ఉద్యోగ అవకాశాలు మెండుగా ఉంటాయని ,రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి క్రీడలకు ఎంతో ప్రాముఖ్యత ఇస్తున్నారని త్వరలో విశాఖ పరిపాలన రాజధాని అవుతుందని, విశాఖ నగరంలో క్రీడల కొరకు ప్రత్యేకంగా మైదానాలతో పాటు అంతర్జాతీయ స్థాయిలో ఆడే ఇండోర్ స్టేడియంలో ఉన్నాయని, ఎంతోమంది క్రీడాకారులు ఇక్కడ తర్ఫీదు పొందుతున్నారని పేర్కొన్నారు.

అనంతరం విద్యార్థులకు మేయర్ చేతుల మీదగా డైట్ అందించారు. ఈ ఆకస్మిక పర్యటనలో అదనపు కమిషనర్ డాక్టర్ వి సన్యాసిరావు, సానిటరీ ఇన్స్పెక్టర్, వివిధ క్రీడాకారులకు సంబంధించిన కోచ్ లు తదితరులు పాల్గొన్నారు.

నేడు జేఎన్ టియూకే 9వ స్నాతకోత్సవం

నిర్వహించామన్నారు.

9వ స్నాతకోత్సవంలో 2020-21,2021-22 సంవత్సరాలకు సంబంధించి ఒకేసారి పట్టాల పంపిణీ చేస్తామన్నారు. బీటెక్ విభాగంలో 1,07,595,బీఆర్క్ విభాగంలో 124,బీ. ఫార్మసీ విభాగంలో 3,835,ఎంటెక్-3,535,ఎంబీఏ-3,348,ఎంసీఏ-989,ఎం ఫార్మసీ-645,బీబీఏ-33,ఫార్మా-డి-468,బీఆర్క్-124,ఎమ్మెస్సెటి-2, పట్టాలు పొందనున్నారు.66 బంగారు పతకాలు,144పిహెచ్ డీలు ఇవ్వనున్నారు.2019 ఆగస్టు 17న 7వ స్నాతకోత్సవానికి అప్పటి గవర్నర్ బిశ్వ భూషణ్ హరిచందన్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.గత ఏడాది వర్చువల్ విధానంలో నిర్వహించారు.స్నాతకోత్సవం సందర్భంగా సమాజంలో పేరొందిన వ్యక్తులు, సామాజిక సేవలో గుర్తింపు పొందిన వ్యక్తులకు ఇచ్చే గౌరవ డాక్టరేట్ ఈసారి ప్రముఖ వ్యాపారవేత్త, గ్రీన్ కో గ్రూప్స్ వ్యవస్థాపకుడు,సీఈవో చలమల శెట్టి అనిల్ కు ఇవ్వనున్నామన్నారు.గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ తో బాటు రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ, శాంతా బయోటెక్ అధినేత డా.కె.ఐ.వరప్రసాద్ రెడ్డి, ఉన్నత విద్యామండలి ఛైర్మన్ హేమచంద్రరెడ్డి తదితరులు పాల్గొంటారన్నారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ కె.వి.రమణ, రిజిస్ట్రార్ ఎల్.సుమలత, పిఆర్వో సిహెచ్. సాయిబాబు, తదితరులు పాల్గొన్నారు.

పారిశుద్ధ కార్మికులకు టోపీలు అందించిన నగర మేయర్

అరిలోవ, (విశాఖ సమాచారమ్): పారిశుధ్య కార్మికుల శ్రేయస్సే ముఖ్యమని నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి పేర్కొన్నారు. మంగళవారం ఆమె రెండవ జోన్ 8 వ వార్డు పరిధిలోని సాగర్ నగర్ వార్డు కార్యాలయంలో పారిశుద్ధ్య కార్మికులకు టోపీలును అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ ఏడాది ఎండలు అధికంగా ఉన్నందున పారిశుద్ధ్య కార్మికులు ఎండల్లో పనిచేస్తున్నారని వారిని ఎండ నుండి రక్షణ కల్పించేందుకు జీవీఎంసీ కమిషనర్ సీఎం సాయి కాంత్ వర్మ ఆలోచన మేరకు నగరంలో పనిచేస్తున్న ప్రతి పారిశుద్ధ్య కార్మికుడికి టోపీలు అందించానే లక్ష్యంతో దాదాపు 8200 టోపీలు సమకూర్చి పారిశుద్ధ్య కార్మికులకి అందిస్తున్నామని తెలిపారు. నగర పరిధిలో ప్రతి వార్డులో ఆయా కార్పొరేటర్ల ని భాగస్వామ్యం చేస్తూ వార్డులో పని చేసే ప్రతి పారిశుద్ధ్య కార్మికులతో పాటు ఫీల్డ్ సిబ్బందికి టోపీలు అందించే విధంగా చర్యలు చేపట్టామన్నారు. వేసవిలో ఎండలు అధికంగా ఉన్నందున పారిశుద్ధ్య కార్మికులు వేడిని తట్టుకోలేక అవస్థలు పడుతున్నారని ఈ టోపీల వలన కొంతవరకు ఉపశమనం లభిస్తుందని పేర్కొన్నారు.

అనంతరం వార్డు కార్యాలయం నందు ఏర్పాటు చేసిన త్రిబుల్ ఆర్ రెడ్యూస్, రియూజ్, రీసైకిల్ సెంటర్ ను పరిశీలించి, వార్డు సచివాలయ కార్యదర్శులు వాలంటీర్లు పారిశుద్ధ్య కార్మికులు ఎన్జీవోస్కు ఈ సెంటర్ యొక్క ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. నగర పరిశుభ్రత కొరకు ప్రతి ఒక్కరూ తాము వాడిన ఖాళీ సీసాలు, ప్లాస్టిక్ వ్యర్థాలను, గాజు సీసాలు, పనికిరాని బట్టలు మొదలైనవి ఈ సెంటర్ కి అందించినట్లయితే అవి రీసైక్లింగ్ చేయబడతాయని తెలిపారు. ఇటువంటి ఆర్ఆర్ ఆర్ సెంటర్ ను ప్రతి వార్డులోనూ ప్రవేశపెడతామని తద్వారా నగర పరిశుభ్రతతో పాటు స్వచ్ఛత చేకూరుతుందని విశాఖ నగరం ఎంతో సుందరమైన నగరం అని ఈ నగరాన్ని పరిశుభ్రంగా ఉంచే బాధ్యత మనదేనన్నారు. ప్లాస్టిక్ వలన కలిగే అనర్థాలు మనందరికీ తెలుసని ప్లాస్టిక్ వలన మానవాళికే కాకుండా జల జీవరాశులు కూడా ముప్పు వాటిల్లుతుందని అనేక రోగాలకు కారణం అవుతుందన్నారు. ప్లాస్టిక్ నిర్మూలనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ డాక్టర్ వి. సన్యాసిరావు, జోనల్ కమిషనర్ కనకమహాలక్ష్మి, సి.ఎం.హెచ్.ఓ నరేష్ కుమార్, ఏ ఎం ఓ హెచ్ కిషోర్, వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు లోడగల రామ్మోహన్రావు, శానిటరీ సూపర్వైజర్లు శానిటరీ ఇన్స్పెక్టర్లు వార్డు సచివాలయ శానిటరీ కార్యదర్శులు, వాలంటీరులు తదితరులు పాల్గొన్నారు.

వాత్సల్య పథకం అర్హులందరికీ అందాలి



విజయనగరం: మిషన్ వాత్సల్య పథకం అర్హులందరికీ అందేలా చూడాలని జిల్లా పరిషత్ ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు ఆదేశించారు. సాంకేతిక కారణాలతో ఈ పథకం ఎవరికీ దూరం కాకూడదని స్పష్టం చేశారు. జెడ్పీ సమావేశ మందిరంలో మంగళవారం జరిగిన 1,2,4,7 స్థాయి సంఘ సమావేశాలకు ఆయన అధ్యక్షత వహించారు. 3వ స్థాయి సంఘ సమావేశానికి వైస్ ఛైర్మన్ మరిశర్ల బాపూజీ నాయుడు, 6వ స్థాయి సంఘ సమావేశానికి వైస్ ఛైర్మన్ కొర్రజన్ని సింహాచలం, 5వ స్థాయి సంఘానికి అ సంఘం ఛైర్పర్సన్ బి.శాంతకుమారి అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలో వ్యవసాయం, మహిళా సంక్షేమం, సాంఘిక సంక్షేమం, వైద్యారోగ్యం, గృహ నిర్మాణం తదితర అంశాలపై చర్చించారు.

మిషన్ వాత్సల్య పథకానికి విజయనగరం జిల్లాలో సుమారు 14,000, పార్వతీపురం మన్యం జిల్లాలో సుమారు 9,500 ధరఖాస్తులు వచ్చాయని, ఆయా జిల్లాలో ఐసిడిఎస్ ప్రాజెక్టు డైరెక్టర్లు తెలిపారు. కొన్ని రకాల ధృవపత్రాలను జత చేయకపోవడంతో, వీటిలో కొన్నితిరస్కరణకు గురయ్యే అవకాశం ఉందని అన్నారు. అవసరమైన ధృవపత్రాలను జతచేయడానికి దరఖాస్తు దారులకు మరో అవకాశం ఇవ్వాలని ఛైర్మన్ శ్రీనివాసరావు సూచించారు. పెండింగ్లో ఉన్న దరఖాస్తుల వివరాలను ఆయా మండలాల ఎంపిపిలు, జెడ్పిటిసీలు, ఎంఎల్ఎలతోపాటు సచివాలయాలకు కూడా అందించాలని ఆదేశించారు. భర్త వదిలేసిన, విడాకులు తీసుకోని మహిళలకు ఎఐఓ లేదా ఇతర అధికారులనుంచి దృవీకరణ తీసుకొని, దరఖాస్తుకు జతచేయాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ పథకాన్ని పూర్తిగా సద్వినియోగం చేసుకోవడం ద్వారా పేద ప్రజలకు మేలు చేకూర్చాలని ఛైర్మన్ కోరారు. ఫ్యామిలీ ఫిజిషియన్ కార్యక్రమంపై మరింత విస్తృత ప్రచారం చేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఈ కార్యక్రమాన్ని ప్రజల చెంతకు చేర్చాలని, దీనికోసం నెల రోజుల ముందుగానే గ్రామాల వారీగా వైద్యులు వెళ్లే షెడ్యూల్‌ను ప్రకటించాలని ఆదేశించారు. గ్రామంలోకి డాక్టర్ వస్తున్న విషయాన్ని ముందుగానే గ్రామాల్లో దండోరా వేయించాలని, ఆశా ఎఎన్ఎంల ద్వారా కూడా సమాచారం పంపించాలని అన్నారు. ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమంలో భాగంగా నిర్వహించే వైద్య పరీక్షల వివరాలను ప్రతీ వెల్‌నెస్ సెంటర్‌లో ఫ్లెక్సీల ద్వారా ప్రజలకు తెలియజేయాలని సూచించారు. వ్యవసాయ పరికరాలను ఎక్కడ తక్కువ ధరకు లభిస్తే అక్కడ కొనుక్కొనే అవకాశం రైతుకు కల్పించాలని ఛైర్మన్ కోరారు.

ఎంపిలోని ఇందుకూరి రఘురాజు మాట్లాడుతూ, పలు సమస్యలను ప్రస్తావించారు. ప్రకృతి వ్యవసాయంపై ప్రజలకు తగినంత అవగాహన కల్పించాల్సి ఉందన్నారు. అంగన్‌వాడీ కేంద్రాలను హేతుబద్ధీకరించాలని, అవసరమైన చోట కొత్త సెంటర్లను ఏర్పాటు చేయాలని కోరారు. ఐసిడిఎస్ అధికారులు తమకు సక్రమంగా సమాచారం అందించడం లేదని ఫిర్యాదు చేశారు. కొన్ని హాస్టళ్లలో మరుగుదొడ్లు, ప్రహరీ గోడలు లేవని వాటిని నిర్మించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో విజయనగరం, మన్యం జిల్లాల అధికారులు, జెడ్పిటిసిలు, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమమే జగనన్న లక్ష్యం : నగర మేయర్ గొలగాని

అరిలోవ, (విశాఖ సమాచారమ్): రాష్ట్ర ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన నుండి నేటి వరకు ప్రజా సంక్షేమమే లక్ష్యంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పని చేస్తున్నారని నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి పేర్కొన్నారు.

మంగళవారం ఆమె ప్రభుత్వ బాలుర వసతి గృహంలోని, చినగదిలి నందు సింహాద్రి అప్పన్న ప్రచార సమైక్య వ్యవస్థాపకుడు సహచర నారాయణస్వామి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసినటువంటి జగనన్న ప్రమాణస్వీకారం చేసి నాలుగు సంవత్సరాల పూర్తయిన సందర్భంగా విద్యార్థులతో కలిసి కేక్ కటింగ్ చేసి విద్యార్థులకు పరీక్షలు ప్యాడ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి బాధ్యతలు చేపట్టి నేటికీ నాలుగు సంవత్సరాలు అవుతున్న సందర్భంగా రాష్ట్రంలో పేద ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు చేపట్టి వారి మన్నలను పొందారు అన్నారు. ఒక పక్క అభివృద్ధి మరోపక్క సంక్షేమము రెండు సమదృష్టితో చూస్తూ రాష్ట్ర అభివృద్ధికి ఎంతో పాటు పడుతున్నారని కొనియాడారు. దేశ చరిత్రలో ఎనలేని విధంగా సచివాలయ వ్యవస్థను స్థాపించి మహాత్మా గాంధీ కన్న కలలను నెరవేర్చిన జగన్మోహన్ రెడ్డి ప్రజల మన్నలను పొందారన్నారు. పేద ప్రజల అబ్బుల్యానికి అహోరాత్రులు కష్టపడుతున్న రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మరో 30 సంవత్సరాల పాటు రాష్ట్ర ముఖ్యమంత్రిగా కొనసాగుతారాన్ని జోష్యం చెప్పారు. ప్రతి పేదవాడికీ కూడు, గుడ్డ కల్పించానే లక్ష్యంతో అనాడు ఇచ్చిన పాదయాత్రలో హామీలను 98.5 శాతం అమలు చేసి దేశ చరిత్రలో ఆదర్శ ముఖ్యమంత్రిగా నిలిచారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సూపరింటెండెంట్ పి.రమణ, అరుకు ఏఎంసీ డైరెక్టర్ కె రామదాస్, వైయస్సార్సీపి సీనియర్ నాయకులు రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

పంచాంగం

బుధవారం 31-05-2022
శోభకృత్ నామ సంవత్సరము
ఉత్తరాయణం గ్రీష్మరుతువు
జ్యేష్ట మాసం

తిథి : శు. ఏకాదశి ఉ. 10.30
నక్షత్రం : చిత్త తె. 04.50 వ.
వర్జ్యం : ప. 12.03 ల 01.43

కిరోష్క్ స్కై లిసార్ట్ లో జరిగిన ఫస్ట్ పవర్ ఆఫ్ కలర్ ఫెస్టివల్ లో సుమారు 10,000 మంది పాల్గొన్నారు

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): మురాన్స్క్ ప్రాంతంలోని కిరోష్క్ నగరంలోని బిగ్ ఫుడ్ స్కీ రిసార్ట్ జరిగిన 'పవర్ ఆఫ్ కలర్ ఫెస్టివల్‌లో సుమారు 10,000 మంది పాల్గొన్నారు. 2021-23 కాలానికి రష్యా అధ్యక్షతన ఆర్కిటెక్ కౌన్సిల్ నిర్వహించిన కార్యక్రమాల్లో భాగంగా ఈ ఫెస్టివల్ను నిర్వహించారు. ఈ కార్యక్రమాలను రాస్ కాంగ్రెస్ ఫౌండేషన్ నిర్వహిస్తోంది. ఆర్కిటెక్ లో పర్యాటకాన్ని ప్రోత్సహించడమే ఈ ఫెస్టివల్ ముఖ్య ఉద్దేశం.

ఫెస్టివల్ మ్యూజిక్ విభాగంలో ఓల్గా సెర్యాల్కినా, మాయా మిచెల్, డీజే క్లబ్కిలా ప్రధాన ఆకర్షణగా నిలిచారు. డీజే డీప్ టచ్, డీజే సిలిన్స్కి, డీజే టానిస్టాయ్, డీజే గబర్, డీజే నో ఈజ్, కవర్ బ్యాండ్ నవేకా బ్యాండ్ వంటి స్థానిక తారలు కూడా ఫెస్టివల్ ప్రధాన వేదికపై ప్రదర్శనలు ఇచ్చారు.

మరాన్స్క్ ప్రాంతం మరియు కరేలియాలోని తొమ్మిది పబ్లిక్ కేటరింగ్ సంస్థలు పండుగ యొక్క పాక విభాగంలో వారి వంటకాలను ప్రదర్శించాయి.

ఆర్కిటెక్ ఫుడ్ కోర్ట్ టెస్ట్ ను సందర్శించిన ప్రజలు స్ట్రీట్ ఫుడ్ ఫార్మాట్ లో అందించే ప్రత్యేకమైన రెస్టారెంట్ వంటకాల గురించి తెలుసుకున్నారు.

రెండు రోజుల్లో అతిథులు 5,200 వంటకాలను, 3,300 పానీయాలను రుచి చూశారు. గ్రాస్ట్రోనామిక్ మ్యాప్ ఆఫ్ రష్యా ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో ప్రాజెక్ట్ మేనేజర్ యెకటెరినా షపోవలోవా పాల్గొన్న ఈ కార్యక్రమం జరిగింది.

ఇది కాకుండా, అతిథులు భారీగా టూరిజం క్లస్టర్ యొక్క ఉత్తమ గైడ్లతో సందర్శనను సందర్శించే అవకాశాన్ని కూడా పొందారు.ట్రావెల్ వెబ్సైట్ నుండి ఎటువంటి రుసుము లేకుండా మాస్టర్ తరగతులలో పాల్గొనవచ్చు, ప్రత్యేక స్మారక చిహ్నాలను కొనుగోలు చేయవచ్చు మరియు రష్యా అంతటా పోస్ట్కార్డును పంపవచ్చు. ఫెస్టివల్ లో పాల్గొన్న అతిథులు మొత్తం 6,500 పోస్టుకార్డులను పంపించారు.

రష్యన్ ఫార్ ఈస్ట్ మరియు ఆర్కిటెక్ అభివృద్ధి మంత్రిత్వ శాఖ, మురాన్స్క్ ప్రాంతం యొక్క పర్యాటక కమిటీ, కిరోష్క్ నగర పరిపాలన, పోసాగ్రో కంపెనీ మరియు కిరోష్క్ ఎజెన్సీ ఫర్ డెవలప్మెంట్ ఆఫ్ టూరిజం అండ్ ఎంటర్ప్రెన్యూర్షిప్ రష్యా యొక్క గ్యాస్ట్రోనమిక్ మ్యాప్, రష్యా యొక్క సిల్వర్ నెక్లెస్ మరియు మురాన్స్క్ ప్రాంతానికి చెందిన పర్యాటక సమాచార కేంద్రం సహకారంతో 'ది పవర్ ఆఫ్ కలర్ ఫెస్టివల్'ను నిర్వహించాయి.

ఘనంగా అభయ ఆంజనేయస్వామి ఆలయ వార్షికోత్సవం



అరిలోవ, (విశాఖ సమాచారమ్): జీవీఎంసీ 9 వ వార్డు హనుమంతువాక శ్రీ అభయ ఆంజనేయస్వామి ఆలయం 21 వ వార్షికోత్సవం సందర్భంగా ఆలయకమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు విశాఖ పార్లమెంట్ ఎస్సీ సెల్ అధ్యక్షులు 9 వ వార్డు ఇంచార్జ్ బుడుమూరి గోవింద్, విశాఖ పార్లమెంట్ సెక్రటరీ ఒమ్మి పోలరావు , తూర్పునియోజకవర్గం యువత సెక్రటరీ మామిడి మోహన్ , పార్లమెంట్ యువత సెక్రటరీ ఫణీంద్ర నాయుడు విచ్చేసి స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం భక్తులకు బుడుమూరు గోవింద్ చేతుల మీదుగా ప్రసాదాలు పంచిపెట్టారు.ఈ కార్యక్రమం లో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

12వ వార్డు పార్టీ కార్యాలయంలో వైసిపి సంబరాలు

అరిలోవ, (విశాఖ సమాచారమ్): రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పరిపాలనకు నాలుగు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా 12వ వార్డు కార్పొరేటర్, జీవీఎంసీ విప్ అక్కరమాని రోహిణీరామన్ ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా రోహిణీ మాట్లాడుతూ రానున్న ఎన్నికలలో జగన్ మోహన్ రెడ్డి కోసం మనం మరింత కష్టపడి 175/175 స్థానాలు గెలిపించుకోవాలి అని అన్నారు.

ఈ సందర్భంగా సచివాలయ పరిధిలో దీర్ఘకాలంగా పరిష్కారం కానీ సమస్యలను పరిష్కరించే దిశగా వార్డు లో ఉన్న 7 సచివాలయాల అడ్మిన్ సెక్రటరీ లకు పరిష్కార పెట్టెలు అందించారు. ఈ కార్యక్రమంలో వైసిపి వార్డు అధ్యక్షులు కన్నేటి సుబ్బారెడ్డి, సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి సత్తి మందా రెడ్డి, అర్జున్, సూర్యా రావు, శ్రీను, సచివాలయ అడ్మిన్ లు, సచివాలయ కన్వీనర్లు పాల్గొన్నారు.

విశాఖ సమాచారమ్

బుధవారం 31-05-2023

కవుల ముచ్చట్లు

సుమారు 60 ఏళ్ల క్రితం. సి.నారాయణరెడ్డి గారిని తమ గ్రామంలోని పాఠశాల వార్షికోత్సవానికి ఆహ్వానించడం కోసం కరీంనగర్ జిల్లాలోని ఒక గ్రామ కరణం గారు, ఆ పాఠశాల తెలుగు ఉపాధ్యాయులు సినారె గారి ఇంటికి వెళ్ళారు. సినారె వారితో కాసేపు ఆప్యాయంగా ముచ్చటించి వారి ఆహ్వానాన్ని మన్నించారు. వారు ఇద్దరు సెలవు తీసుకుని బయలుదేరారు. వారికి ఏడ్కోలు చెప్పడానికి సినారె ఇంటి గేటు వరకు వచ్చారు. కరణం గారు తన మోటార్ సైకిల్ కు స్టార్ట్ చేశారు. ఉపాధ్యాయుల వారు వెనక సీట్ మీద కూర్చున్నారు. అది చూసి సినారె "భలే... ముందు కరణం, వెనుక వ్యాకరణం" అని చెణుకు విసిరారు. "వ్యాకరణం" అంటే తెలుగు పండితులు అని సినారె శ్లేష.

1980 ప్రాంతాల్లో సినారె ఒక పాట రికార్డింగ్ కోసం ఒక స్టుడియోకు వెళ్లారు. అక్కడ ఆయనకు వేటూరి సుందర రామమూర్తి గారు కనిపించారు. సినారె ను చూడగానే వేటూరి ఒకింత ఆశ్చర్యంగా " అరె... ఏమిటి ఈరోజు అర్ధాంగి తో వచ్చారు ?" అని ప్రశ్నించారు.

సినారె ఉలిక్కిపడి వెనక్కు చూసారు. అప్పుడు అర్థం అయింది ఆయనకు... వెంటనే పకపక నవ్వారు. విషయం ఏమిటంటే... ఆ రోజు సినారె హాఫ్ హాండ్స్ షర్టు తో వచ్చారు. ఆ పొట్టి చేతుల చొక్కాను "అర్థ o అంగి" అర్థాంగి ... గా పోల్చారు అన్నమాట వేటూరి...

వేటూరి మహాకవి, పండితుడు, జ్ఞాన సంపన్నుడు అని నేను కొత్తగా చెప్పాల్సిన పని లేదు. అంతటి విజ్ఞాన ఖని కి కూడా ఒక వ్యసనం ఉన్నది. గుర్రపు పందాలు కాయటం ఆయనకు పెద్ద చెడ్డ అలవాటు. అడవిరాముడు సినిమాకు పాటలు రాసే రోజుల్లో సినిమాకోసం పాటలు రాయడానికి స్టూడియో కు వెళ్లారు వేటూరి. ఆ రోజు ఉదయమే ఒక రేసులో ఆయన డబ్బు పోగుట్టుకున్నారు. మూడ్ బాగా లేదు. ఎంటీయార్ జయప్రదల మధ్య యుగళగీతం. మైండ్ పనిచేయటం లేదు. ఎంతసేపటికీ రేసులకు పాయి పారేసుకున్నాను అనే ఆలోచన తొలుస్తున్నది. ఆ ఆలోచన తోనే కసి రేగి అదే లైన్ ను పల్లవిగా రాసేశారు. మహాదేవన్ కు వివరింతంగా నచ్చేసింది. ఫలితంగా ఈ నాటికీ కుర్ర వృద్ధ భేదం లేకుండా అందరి మనసుల్లో నిలిచిపోయింది ఆ పాట.

ఆ "రేసు" కోటోయి పా"రేసు" కున్నాను హరి హరి,,,!

జూలై నెల 20 నుడి అగ్నివీర్ రిక్రూట్మెంట్ ర్యాలి



విజయనగరం: రాష్ట్రం లో 13 జిల్లాలకు చెందిన నిరుద్యోగుల కోసం అగ్నివీర్ రిక్రూట్మెంట్ ర్యాలి 2023-24 విజయనగరం జిల్లాలో నిర్వహిస్తునట్లు ఆర్మీ రిక్రూట్మెంట్ అధికారి కల్నల్ వినయ్ కుమార్ తెలిపారు. ఈ పరీక్ష రెండు దశలలో జరుగుతుందని, మొదటి దశ లో రాత పరీక్ష, ఇందులో ఉత్తీర్ణులైన వారికి రెండవ దశ లో శారీరక సామర్థ్యం , వైద్య పరీక్షలు జరుగుతాయని తెలిపారు. రాత పరీక్ష ఇప్పటికే పూర్తి అయ్యిందని, 10 వేల మంది ఈ అప్టైన్ పరీక్ష లో ఎంపికైనారని, వీరికి శారీరక, వైద్య పరీక్షలు విజయనగరం పి.టి.సి గ్రౌండ్స్ లో జరుగుతుందని అన్నారు. మంగళవారం కల్నల్ వినయ్ కుమార్ జిల్లా కలెక్టర్ నాగలక్ష్మిని కలసి ఆర్మీ రిక్రూట్మెంట్ ర్యాలీ కి అవసరమగు గ్రౌండ్, భద్రత, ఫైర్ ఫైటింగ్ , ట్రాన్స్పోర్ట్, భోజనాలు, తాగు నీరు , సిసి కెమెరా లు, తదితర ఏర్పాట్లను, ఇతర లాజిస్టిక్స్ ను ఏర్పాటు చేయాలని కోరారు.

జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి మాట్లాడుతూ సంబంధిత అధికారులందరితో త్వరలోనే సమావేశం నిర్వహించి అయా శాఖలకు ఏర్పాట్ల పై తగు ఆదేశాలు జారీ చేయడం జరుగుతుందని తెలిపారు. ర్యాలీ లో పాల్గొను అభ్యర్థులకు అడ్మిట్ కార్డ్స్ ఇవ్వాలని, డ్యూటీ లో ఉన్న అధికారులకు ఐ. డి కార్డులు అందజేయలన్నారు. అక్షయ పాత్ర స్వచ్చంద సంస్థ ద్వారా అభ్యర్థులకు, అధికారులకు అల్పాహారం అందించడం జరుగుతుందని, ఎప్పుడు ఏ అవసరం ఉన్నా జిల్లా యంత్రాంగం నుండి రిక్రూట్మెంట్ రాలి కి పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు.

ఈ సమావేశం లో జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్, సహాయ కలెక్టర్ శ్రవినాగ్ , డి.ఆర్.ఓ గణపతి రావు, సెట్విజ్ సి.ఈ.ఓ వి. రాంగోపాల్ , పోలీస్ , ఆర్మీ అధికారులు పాల్గొన్నారు.

రాత్రి పైలులాయిని సంభించిన టెలి లా కార్యక్రమం: వ్యాజ్యానికి ముందు సలహాతో 40 లక్షల మంది లబ్ధదారులకు సంభికారతి

చట్టం, న్యాయ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని టెలి-లా కార్యక్రమం దేశవ్యాప్తంగా 40 లక్షల మంది లబ్ధిదారులకు వ్యాజ్యానికి ముందు సలహాతో సాధికారతను అందించడం ద్వారా కొత్త మైలు రాయిని సాధించింది.

టెలి-లా గురించి: చేరుకోవడం సాధ్యం కాని వారిని చేరుకోవడం అన్నది వ్యాజ్యానికి ముందు దశలో న్యాయ సలహా, సంప్రదింపులు పొందడానికి ఒక ఇ-ఇంటర్వేన్ మెకానిజం (మధ్యవర్తి ఏర్పాటు). ఇది పంచాయతీ స్థాయిలో గల కామన్ సర్వీస్ సెంటర్స్ (సిఎస్సెలు - సామాన్య సేవా కేంద్రాలు)లో అందుబాటులో ఉన్న వీడియో కాన్ఫరెన్సింగ్ / టెలిఫోనిక్ సాకర్యాల ద్వారా న్యాయ సహాయం అవసరమైన అట్టడుగు వర్గాలను, పేదలను ప్యానెల్ లాయర్లతో అనుసంధానం చేస్తుంది. 2017లో ప్రారంభించిన టెలి-లా సేవ ప్రస్తుతం నేరుగా టెలి-లా మొబైల్ ఆప్ (ఆండ్రాయిడ్ & ఐఒఎస్)ల ద్వారా నేరుగా అందుబాటులో ఉంది.

31 నుంచి ఉచితి మెగా కంటి టెస్టు శిబిరాలు సద్వినియోగం చేసుకోవాలి

కాకినాడ, (విశాఖ సమాచారమ్): యానాం నియోజకవర్గ పరిధిలో మూడు ఉచిత మెగా కంటివైద్య శిబిరాలను ఈ నెల 31 నుంచి ఏర్పాటు చేస్తున్నట్లు పీటిసి యానాం ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ కోరారు. రోగులకు ఉచితంగా వైద్యపరీక్షలు చేయడమే కాకుండా ఉచిత కళ్ళద్దాలు ఆపరేషన్లు చేస్తారని కళ్లజోళ్లు, మందులు ఉచితంగా ఇస్తారని తెలిపారు. 31న గిరియంపేట పెరుంతలైవార్ కామరాజ్ ప్రభుత్వ హైస్కూల్, జూన్ 2న దరియాలతిప్ప, కెఆర్. నారాయణన్ ప్రభుత్వ హైస్కూల్, 4న కనకాల పేట కెవివిఎస్ ప్రభుత్వ హైస్కూల్ లోను మొత్తం మూడు ఉచిత ముగా కంటివైద్య శిబిరాలను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఓఎస్ జిసి, ఆప్తాల్మ్ ఆఫ్ పోర్ కాకినాడ,ఇనోదయ ఆసుపత్రి, అయస్స్ కట్ట ఏర్పాటాయ, యానాం తదితర ప్రాంత ప్రజలు సహాయ సహకారాలు అందిస్తారని ఎమ్మెల్యే తెలిపారు.

ఈస్ట్ కోస్ట్ రైల్వే

ఇ-టెండరు ప్రకటన నెం. ETCECONIVSKP 2023022, తేదీ. 18.05.2023

పని పేరు: ఓఏ ఎల్కేజీ కాంట్రాక్ట్స్ (OEC)-సింహచలం నాడు (SCMN) డబ్బంగ్ ప్రాజెక్టు: ఎర్త్ వర్క్స్,రిటైనింగ్ వాల్స్, పైపులు వంతెనలు, మేజర్ వంతెనలు, డ్రెయిన్స్, రక్షణ మరియు నిర్వర్తించుట, సెగ్మెంట్ కాస్టింగ్స్,సెగ్మెంట్ & బిరిగాం గిర్డర్లు, టవర్ క్రాన్లు పిఎస్, ఫ్లాట్ టవర్ వంతెన నిర్మాణం, ప్రస్తుతమున్న భవనములు/నిర్మాణములు పరిగణిస్తూ, పి.వి పనులు నిర్వర్తించుట, రైల్ క్రాసింగ్స్, వెల్డింగ్, కంకర సరఫరా, పి.వి మెటీరియల్స్, బర్నింగ్ రబ్బరు చేయుట మరియు ఇతర సంబంధిత అనుబంధ పనులు, ఎలక్ట్రికల్- OHE, PSI & బ్యాకర్ పనిచేయుట నిర్వర్తించుట మరియు ఇంప్రేజ్నింగ్ సెగ్మెంట్ & బిరిగాం గేర్డు మరియు కేబుల్స్ యుటిలిటీ షిఫ్టింగ్ ఓఏ ఎల్కేజీ కాంట్రాక్ట్స్ (OEC)- సింహచలం నాడు (SCMN) బాక్సేలు టిబిఎమ్ ఔట్స్ కోస్ట్ రైల్వే వద్ద నిర్వర్తించుట.

సుమారుగా పని విలువ: ₹3361.08 లక్షలు, బయానా: ₹ 18,40,600/-, పని పూర్తి చేయుట కాలం: 18 (పద్నెనిమిది) నెలలు

టెండరు ముగింపు తేదీ మరియు సమయం: 21.06.2023న 1200 గంటలకు

ఇందులకు సంబంధించిన టెండర్పత్రాలను ఇ-టెండరింగ్ వెబ్సైట్ www.ireps.gov లో డౌన్లోడ్ చేసుకోగలరు. టెండర్ పత్రాలను సవరణ జరిగే చోటులేదా టెండర్ పత్రాలను సవరణ జరిగే చోటులేదా టెండరు మార్పుకు తేదీలు మరియు సమయం కొరకు చూడగలరు. టెండరు అందుబాటులో ఉన్నది. ఇ-టెండరింగ్ వెబ్సైట్ లో మాత్రమే మరియు IREPS వెబ్సైట్ లో మరియు తప్పక చదువుకోవలసిన టెండర్పత్రి టెండరుదారులు / వారు పాల్గొనే ఇ-టెండరింగ్ పరుచు పాల్గొనగలరు.

మరియు టెండరుదారులు యొక్క అర్హత మరియు టెండరు దాఖలు చేసిన అర్హత సమాచారం అనుసరించి టెండరు దాఖలు చేసిన టెండర్ యొక్క ఎల్ 1 టెండరు ధరలు (రిజర్వు చేయబడిన ధరలు కాకుండా) మరియు టి 2 మరియు టి3 లేదా ఎల్ 2 మరియు ఎల్3 టెండరు ధరలు పరిగణించబడతాయి. టెండరు ఆమోదించబడితే, టెండరుదారుడు తప్పనిసరిగా ఆర్డర్ జారీ అయిన మరియు IREPS వెబ్సైట్ లో అందు అప్డేట్ చేయబడిన తరువాత 15 రోజుల లోపు టెండర్ భద్రతను సమర్పించాలి. టెండరు ఆమోదించబడిన తరువాత టెండరుదారుడు కోరినప్పుడు మరియు సమర్పించబడిన పత్రాలలో ఏదైనా తప్పుడు సమాచారం కనుగొనబడితే, టెండరు రద్దు చేయబడుతుంది మరియు బ్యాంక్ గ్యారంటీని సంబంధిత రాశాఖ చేయబడుతుంది.

డివిజనల్ లీగల్ ఎడ్వైజర్ సంతకం (DLA) ఇంజనీర్స్

PR-29/CG/23-24

రూ.2వేల నోట్లకు గల్ఫ్ దేశాల షాక్ మామూలుగా లేదు ?

రూ.2వేల నోటు ను ఉపసంహరించుకున్నట్లుగా ఆర్ బీఐ (రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా) చేసిన ప్రకటన గల్ఫ్ దేశాల్లోని భారతీయుల కు చుక్కలు చూపిస్తోంది. రూ.2వేల నోట్ల ను బ్యాంకులు జారీ చేయొద్దు కాని.. వాటిని తీసుకోవటం.. బ్యాంకు లో డిపాజిట్ చేసుకోవటానికి అనుమతి ఇవ్వటం తెలిసిందే. అయినప్పటికీ.. అనాహూత రాహిత్యంతో గల్ఫ్ లో మాత్రం రూ.2వేల నోట్ల ను తీసుకోవటానికి ఎక్సైంజ్ కేంద్రాలు రిజెక్టు చేస్తున్నాయి.

రూ.2వేల నోట్ల ను తీసుకోవద్దని తమకు పై అధికారుల నుంచి స్పష్టమైన ఆదేశాలు ఉన్నట్లుగా ఎక్సైంజ్ కేంద్రాల్లో ని సిబ్బంది చెప్పటంతో ఏం చేయాలో అర్థంకా ని పరిస్థితి నెలకొందంటున్నారు. నోట్ల మార్పిడి విధానం పై అవగాహన లేకపోవటమే దీనికి కారణంగా చెబుతున్నారు. రూ.2వేల నోట్ల ను వెనక్కి తీసుకుంటున్నట్లుగా ఆర్ బీఐ మే 19న ప్రకటించి.. సెప్టెంబరు 30 వరకు పెద్ద నోట్లను మార్చుకోవచ్చని స్పష్టం చేసింది.

వేసవి సెలవులు కాపటంతో గల్ఫ్ దేశాల కు వెళ్లిన భారతీయుల కు చుక్కలు కనిపిస్తున్నాయి. తమతో పాటు తీసుకెళ్లిన రూ.2వేల నోట్ల ను అక్కడ మార్చుకోవటానికి ఎవ్వుకోకపోవటంతో ఏం చేయాలో అర్థం కాక ఇబ్బంది పడుతున్నారు. సెప్టెంబరు 30 వరకు గడువు ఉందన్న విషయాన్ని ఎక్సైంజ్ కేంద్రాల్లో ని సిబ్బందికి చెబుతున్నా.. వారు మాత్రం వినిపించుకోవట్లేదు. వారం క్రితం ఫిరోజ్ షేక్ అనే మహిళ.. భర్తను కలిసేందుకు తన ఇద్దరు పిల్లలతో కలిసి దుబాయ్ కు వెళ్లారు. ఎప్పటిలానే తన వద్ద ఉన్న రూ.2వేల నోట్ల ను మార్చుకోవటానికి అక్కడున్న ఎక్సైంజ్ కేంద్రానికి వెళ్లారు.

అయితే.. వారు ఆమె నుంచి రూ.2వేల నోట్లు తీసుకోవటానికి నో చెప్పటంతో షాక్ తిన్నారు. సెప్టెంబరు 30 వరకు గడువు ఉన్నట్లుగా చెప్పినా వారు ఒప్పుకోలేదు. దీంతో.. ఆమె భర్త వచ్చే వరకు మెయిట్ చేయక తప్పలేదు. ఇలాంటి ఇబ్బందికర పరిస్థితులు బోలెడన్ని చోటు చేసుకుంటున్నట్లుగా చెబుతున్నారు. తాము ఎదుర్కొంటున్న ఇబ్బందులు.. కష్టాల గురించి సోషల్ మీడియాలో బోలెడన్ని పోస్టులు పెడుతున్నారు.

ప్రస్తుతం సెలవుల నేపథ్యంలో గల్ఫ్ దేశాల్లో పర్యటించే వారి సంఖ్య ఎక్కువగా ఉంటుంది. ఇలాంటి వేళ.. దేశం కాని దేశంలో రూ.2వేల నోట్ల ను ఎక్సైంజ్ కేంద్రాల్లో తీసుకోకపోవటం వల్ల ఎదురయ్యే ఇబ్బందుల్ని గుర్తించి.. కేంద్రం తక్షణమే స్పందించాలి... ఈ సమస్యకు పరిష్కారం చూపాలన్న మాట పలువురి నోట వినిపిస్తోంది. ఇలాంటి ఇమ్యూన్ మీద మోడీ సర్కారు వేగంగా స్పందించాల్సిన అవసరం ఉంది.

విద్యారంగ సమస్యలపై గవర్నర్‌కు వినతిపత్రం

కాకినాడ, (విశాఖ సమాచారమ్): జేఎన్టీయూ స్నాతకోత్సవం కు విచ్చేస్తున్న గవర్నర్ అబ్దుల్ నజీర్ కు రాష్ట్ర లోని విద్యాసంస్థలు లోని లోపాలు వినతిపత్రం రూపంలో అందిస్తామని జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి తలాటం సత్య వెల్లడించారు.మంగళవారం సాయంత్రం జనసేన నగర కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ గత10రోజులుగా జనసేన పీఏసీ సభ్యులు ముత్తా శశిధర్ సారధ్యంలో కాకినాడలోని పలు పాఠశాలల్లో లోపాలను గుర్తించామన్నారు. ప్రభుత్వ పాఠశాలల ప్రాంగణాల్లో అభివృద్ధి మరచి నాడు- నేడు ప్రమాణాలు పాటించకుండా సచివాలయాలు, హెల్త్ క్లినిక్ లు కడుతున్నారన్నారు.భాళీ స్థలాల్లో ఇతర భవనాలు కడుతున్నారన్నారు. దీనితో విద్యార్థులకు అసౌకర్యం కలుగుతుందని,దీనిని జనసేన పార్టీ తీవ్రంగా ఖండిస్తోందన్నారు.కార్యక్రమంలో తలాటం సత్య, అడబాల సత్యనారాయణ, వాసిరెడ్డి శివ,ఆకుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

జగన్ సర్కార్‌కు నాలుగేళ్లు : సజ్జల

అమరావతి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సారథ్యంలో రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన వైఎసఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికి ఇవ్వాళ్టితో నాలుగు సంవత్సరాలు పూర్తయ్యాయి. 2019లో ఇదే రోజున వైఎస్ జగన్.. విజయవాడలోని ఇందిరా ప్రియదర్శిని ఆడిటోరియంలో ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. ముఖ్యమంత్రిగా నాలుగేళ్ల కాలాన్ని ఆయన పూర్తి చేసుకున్నారు.

ఈ సందర్భాన్ని పురస్కరించుకుని రాష్ట్రవ్యాప్తంగా వైఎసఆర్సీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున సంబరాలను జరుపుకొంటోన్నారు. నియోజకవర్గాల్లో పార్టీ జెండాను ఆవిష్కరిస్తోన్నారు. సేవా కార్యక్రమాలను నిర్వహిస్తోన్నారు. రక్తదాన శిబిరాలను ఏర్పాటు చేశారు. విజయవాడ రాఘవయ్య పార్క్ సమీపంలోని మిషనరీస్ ఆఫ్ చారిటీ నిర్మల్ హృదయ్ భవనాన్ని వైఎస్ జగన్ దంపతులు ప్రారంభించారు.

అక్కడి మదర్ థెరిస్సా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా నిర్మల్ హృదయ్ భవనంలోని అనాథ పిల్లలు, వృద్ధులతో ముఖ్యమంత్రి దంపతులు ముచ్చటించారు. వారితో ఫొటోలు దిగారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో నిర్వహించిన వేడుకల్లో మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు పాల్గొన్నారు. పార్టీ కార్యాలయాల వద్ద జెండాలను ఎగురవేశారు.

తాడేపల్లిలో గల పార్టీ కేంద్ర కార్యాలయంలో ఘనంగా నాలుగేళ్ల సంబరాలను నిర్వహించారు. మంత్రి మేరుగ నాగార్జున, పార్టీ సీనియర్ నేత ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి కేక్ కట్ చేశారు. అనంతరం వారు మాట్లాడారు. వైఎస్ జగన్ నాలుగేళ్ల పాలనను ఓ చరిత్రగా అభివర్ణించారు. ఎన్నికలొస్తాన్నాయనగానే గుంట నక్కలు పగటి వేషాలు వేసుకొని వస్తుంటాయని, ప్రజలను మభ్యపెట్టి మళ్లీ అధికారంలోకి రావటానికి ప్రయత్నిస్తున్నాయని తెలుగుదేశం పార్టీని విమర్శించారు.

తమ పాలనలో సంక్షేమం, సుస్థిరాభివృద్ధి మొదలైన నాలుగేళ్లు పూర్తయిందని, వరుణుడు కూడా తమ ప్రభుత్వాన్ని పార్టీని ఆశీర్వదిస్తున్నాడని వ్యాఖ్యానించారు. సిగ్గులేని చంద్రబాబు సాధ్యం కాని హామీలతో మళ్లీ జనం ముందుకు వచ్చాడని ధ్వజమెత్తారు. రాష్ట్రాన్ని నిలువుదోపిడీ చేయాలనేదే ఆయన లక్ష్యమని విమర్శించారు. ఇతర పార్టీల మేనిఫెస్టోలను చంద్రబాబు కాపీ కొట్టాడని వ్యాఖ్యానించారు.

తన ప్రభుత్వ హయాంలో రుణమాఫీ గురించి చంద్రబాబు ఎందుకు చెప్పుకోలేకపోతున్నాడంటూ సజ్జల రామకృష్ణారెడ్డి సూటిగా ప్రశ్నించారు. డ్వాక్రా మహిళల రుణాలను మాఫీ చేశానని ఎందుకు ఓట్లు అడగలేకపోతున్నాడని అన్నారు. 50 శాతం ఎన్నికల హామీలను అమలు చేసినా చంద్రబాబు ఘనంగా చెప్పుకునే వాడని, చేయకపోవడం వల్లే చెప్పుకోవడానికేమీ మిగల్లేదని ధ్వజమెత్తారు.

ప్రధాని రాష్ట్రపతి స్పందించకపోతే పతకాలు గంగానదిలో కలిపేస్తాం : మహిళా రెజ్లర్లు

తమను లైంగికంగా వేధించిన భారత రెజ్లర్ల సమాఖ్య మాజీ అధ్యక్షుడు బీజేపీ ఎంపీ బ్రిజ్ భూషణ్ ను అరెస్టు చేయాలని మహిళా రెజ్లర్లు తీవ్ర ఆందోళనలు చేస్తున్న సంగతి తెలిసిందే. కోర్టు జోక్యంతో ఎట్టకేలకు ఆయనపై ఎఫ్ఐఆర్ నమోదు చేసిన పోలీసులు అరెస్టు చేయడానికి మాత్రం మీనమేషాలు లెక్కిస్తున్నారు.

ఈ నేపథ్యంలో తమ నిరసనలను తీవ్ర స్థాయికి చేర్చిన రెజ్లర్లు మే 28న కొత్త పార్లమెంటు భవనం ప్రారంభోత్సవం సందర్భంగా అక్కడి వరకు శాంతియుత నిరసన ర్యాలీకి పిలుపునిచ్చారు. అయితే పోలీసులు వారిని అడ్డుకుని ఉత్తి పారేశారు.

వారిని పోలీస్ వ్యాన్లలో ఢిల్లీలోని వివిధ పోలీస్ స్టేషన్లకు తరలించారు. పైగా మహిళా రెజ్లర్లు వ్యాన్ లో నవ్వుకుంటూ వెళ్తున్నట్టు బీజేపీ సోషల్ మీడియా వింగ్ ఫొటోలను మార్ఫింగ్ చేసింది. వాటిని సోషల్ మీడియాలో వైరల్ చేసింది. దీనిపై మహిళా రెజ్లర్లు మండిపడుతున్నారు.

అంతేకాకుండా మహిళా రెజ్లర్లు నిరసన వ్యక్తం చేస్తున్న ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద ఇకపై ఆందోళనలకు



అనుమతించవద్దని పోలీసులు నిర్ణయించారు.

ఈ నేపథ్యంలో ఈ పరిణామాలపై ఆవేదన వ్యక్తం చేస్తూ.. రెజ్లర్లు మే 30న కీలక ప్రకటన చేశారు. తాము సాధించిన పతకాలను ఎటువంటి అర్థం లేకుండా పోయిందని.. వాటిని మే 30 సాయంత్రం హరిద్వార్లోని 'గంగా నది'లో కలిపేయనున్నట్లు తెలిపారు. అనంతరం ఇండియా గేట్ వద్ద ఆమరణ నిరాహార దీక్షకు కూర్చుంటామని హెచ్చరించారు.

మే 28న జరిగిన పరిణామాలను అందరూ చూశారని మహిళా రెజ్లర్లు గుర్తు చేశారు. శాంతియుతంగా నిరసన చేపడుతున్న తమపై పోలీసులు దారుణంగా వ్యవహరించారని ధ్వజమెత్తారు. పైగా తమపైనే కేసు బనాయించారని మండిపడ్డారు.

మహిళా క్రీడాకారులు తమకు న్యాయం చేయాలని కోరడం తప్పా? దేశం తరఫున తాము పతకాలు ఎందుకు సాధించామా? అని అనిపిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పుడు ఆ పతకాలకు ఎటువంటి అర్థం లేకుండా పోయిందన్నారు.

ఆ పతకాలను తిరిగి ఇవ్వడం మరణంతో సమానమని మహిళా రెజ్లర్లు ఆవేదన వ్యక్తం చేశారు. కానీ ఆత్మాభిమానాన్ని చంపుకొని బతకడం కష్టమని వాపోయారు. రాష్ట్రపతి ప్రధాని తమ సమస్యలను పట్టించుకోవడం లేదని రెజ్లర్లు ఆవేదన వ్యక్తం చేశారు.

ఈ నేపథ్యంలో మే 30న సాయంత్రం హరిద్వార్ వద్ద పవిత్ర గంగా నదిలో పతకాలను కలిపేస్తామని వెల్లడించారు. ఈ పతకాలే తమ ప్రాణం.. ఆత్మ అని పేర్కొన్నారు. అందుకే.. వాటిని గంగలో కలిపేశాక ఇండియా గేట్ వద్ద ఆమరణ నిరాహార దీక్షకు దిగుతామని అని హెచ్చరించారు.

రాజకీయ పదవుల వ్యవహారం.. సుప్రీంకోర్టు హైకోర్టు జడ్జిలపై కీలక పిటిషన్!

సుప్రీంకోర్టు హైకోర్టు న్యాయమూర్తులపై సుప్రీంకోర్టులో కీలక పిటిషన్ దాఖలైంది. వీరు న్యాయమూర్తులుగా పదవీ విరమణ చేశాక రెండేళ్ల పాటు విరామం (కూలింగ్ ఆఫ్) ఉన్నాకే పదవులు చేపట్టేలా ఆదేశాలు ఇవ్వాలని కోరుతూ బాంబే న్యాయవాదుల సంఘం సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది.

న్యాయమూర్తులుగా పదవీ విరమణ చేశాక రెండేళ్ల విరామం ముగిశాకే వారు గవర్నర్ వంటి రాజకీయ పదవులను చేపట్టేలా చూడాలని సుప్రీంకోర్టుకు న్యాయవాదుల సంఘం విజ్ఞప్తి చేసింది. న్యాయమూర్తులు ఇలాంటి రాజకీయ పదవులను స్వీకరించడం వల్ల న్యాయవ్యవస్థ స్వతంత్రతపై ప్రజల్లో భిన్నాభిప్రాయాలు నెలకొంటున్నాయని తన పిటిషన్ లో న్యాయస్థానం దృష్టికి తెచ్చింది.

ఈ మేరకు బాంబే న్యాయవాదుల సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు అహ్మద్ మెహ్తా అబ్జీ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా పదవీ విరమణ చేశాక ఆంధ్రప్రదేశ్ గవర్నర్గా జస్టిస్ ఎస్.అబ్దుల్ నజీర్ 2023 ఫిబ్రవరి 12న నియమితులయ్యారని ఆయన గుర్తుచేశారు.

అందుపల్లే తాము ఈ పిటిషన్ దాఖలు చేసినట్టు వెల్లడించారు. గతంలో సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా పనిచేసిన జస్టిస్ పి.సదాశివం కూడా కేరళ గవర్నర్గా పనిచేశారని అబ్జీ గుర్తు చేశారు. అలాగే సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ రంజన్ గొగోయ్ రాజ్యసభకు నామినేట్ చేయబడ్డారని అబ్జీ తన పిటిషన్ లో పేర్కొన్నారు.

ఈ నేపథ్యంలో 'పదవీ విరమణ తర్వాత సుప్రీంకోర్టు హైకోర్టు న్యాయమూర్తులు మరే ఇతర రాజకీయ నియామకాలను అంగీకరించకుండా రెండేళ్ల కూలింగ్ ఆఫ్ పీరియడ్ ఉండాలి' అని ఆదేశించేలా ఉత్తర్వులు ఇవ్వాలని న్యాయవాదుల సంఘం సర్వోన్నత న్యాయస్థానాన్ని కోరింది.

పదవీ విరమణ తర్వాత ఉన్నత న్యాయస్థానాల న్యాయమూర్తులు రాజకీయ పదవిని స్వీకరించే ముందు వారికి రెండేళ్ల కూలింగ్ ఆఫ్ పీరియడ్ ఉంటుందని నియామక సమయంలో షరతు విధించడంతోపాటు పదవీ విరమణ చేసే న్యాయమూర్తులను రాజకీయంగా అలాంటి పదవులను అంగీకరించవద్దని ఆదేశించాలని న్యాయవాదుల సంఘం తన పిటిషన్ లో సుప్రీంకోర్టును కోరింది.

ఐపీఎల్ స్పాట్ ఫిక్సింగ్ కుంభకోణంపై నివేదికను ప్రస్తావిస్తూ.. మాజీ సీజేఐ ఆర్ఎం లోధా నేతృత్వంలోని సుప్రీం కోర్టు నియమించిన ప్యానెల్ బీసీసీఐలో అనేక సంస్కరణలను సిఫార్సు చేసిందని బాంబే న్యాయవాదుల సంఘం తన పిటిషన్ లో గుర్తు చేసింది. బీసీసీఐలో కూలింగ్ పీరియడ్ ఉండాలని సూచించిందని పేర్కొంది.

జస్టిస్ నజీర్ గవర్నర్గా నియమించడం మాజీ సీజేఐ గొగోయ్ను రాజ్యసభకు నామినేట్ చేయడాన్ని ప్రస్తావిస్తూ.. అటువంటి పదవులను స్వీకరించడం న్యాయవ్యవస్థ స్వతంత్రతపై ప్రజల్లో తప్పుడు సంకేతాలు వెళ్తాయని న్యాయవాదుల సంఘం అభిప్రాయపడింది.

బరువు తగ్గించే ఫ్రీ కాఫీ

ఉదయం బెడ్ మీద నుంచి లేవగానే చాలా మంది కాఫీ కప్ పట్టుకుంటారు. కమ్మటి కాఫీ వాసన చూడగానే శరీరంలో మొత్తం యాక్టివ్ అయిపోతుంది. ఉదయాన్నే మంచి కాఫీ టేస్ట్ చేస్తుంటే.. ఆ రోజంతటికీ కావలసిన ఎనర్జీ అంతా వచ్చేస్తుంది. కాఫీ లవర్స్ రకరకాల కాఫీలను టేస్ట్ చేస్తూ ఉంటారు.కోల్డ్ కాఫీ, బ్లాక్ కాఫీ, డాక్టైల్ కాఫీ అంటూ బోలెడు కాఫీలు తాగుతుంటారు. మరీ 'ఫ్రీ కాఫీ' ఎప్పుడైనా టేస్ట్ చేశారు. ఇది వినడానికి వైరైటీగా ఉన్నా.. ఆరోగ్యానికి ఎంతో మంచిదని నిపుణులు చెబుతున్నారు. దీనినే 'బుల్లెట్ ప్రూఫ్ కాఫీ' అని కూడా పిలుస్తారు. కప్పు కాఫీలో బేబుల్ స్పూను నెయ్యి కలిపి పరగడుపునే తీసుకుంటే ఆరోగ్యానికి మేలు జరుగుతుందని నిపుణులు చెబుతున్నారు.

దీని హిస్టరీ ఏమిటీ..?

కెఫిన్ ఉన్న డ్రింక్స్‌కు వెన్నను జోడించే ఆచారం 7 వ శతాబ్దం నుండే మొదలైంది. బటర్ టీ టిబెట్‌లో మొదలైంది. ఇప్పటికీ హిమాలయ పర్వతాలలో ఉదయం సేవించే ఇష్టమైన పానీయాలలో ఇది ఒకటి. బటర్ టీని 13 వ శతాబ్దంలో చైనీస్ ప్రచారానికి పరిచయం చేశారు. అయితే 2009 వరకు ఈ కాఫీ అంతగా ప్రచారంలోకి రాలేదు. డేవిడ్ ఆస్ప్రే కాఫీ ద్వారా ఇది ప్రచారంలోకి వచ్చింది. తాజా పాలతో వెన్న తయారు చేస్తారు. దీనిని నెయ్యిగా మార్చి కాఫీలో కలుపుతారు.

డయాబెటిస్‌కు మంచిది..

కాఫీకి నెయ్యి కలపడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు. ఫ్రీ కాఫీ తాగిన తర్వాత ఏదైనా తింటే ఇన్సులిన్ నెమ్మదిగా విడుదల అవుతుంది. డయాబెటిస్, జీర్ణక్రియ సమస్యలు ఉన్నవాళ్లు నెయ్యి కాఫీతో మరింత ప్రయోజనం పొందే అవకాశాలు ఉన్నాయని న్యూట్రిషనిస్టులు చెబుతున్నారు.

హార్మోన్ సమస్యలు దూరం..

ఈ మధ్యకాలంలో అమ్మాయిలు, మహిళల్లో హార్మోన్లు అసమతుల్యత పెద్ద సమస్యగా మారింది. ఈ సమస్యలను పరిష్కరించడానికి ఫ్రీ కాఫీ సహాయపడుతుంది.

యాక్టివ్‌గా ఉంటారు..

ఈ కాఫీతో డే ప్రారంభిస్తే.. రోజంతా యాక్టివ్‌గా ఉంటారు. నెయ్యిలో ఒమేగా 3 ఫ్యాటీ యాసిడ్స్ , ఒమేగా 6 ఫ్యాటీ యాసిడ్స్ పుష్కలంగా ఉంటాయి. ఆరోగ్యకరమైన కొవ్వులు ఎక్కువగా ఉంటాయి. హెల్తీ ఫ్యాట్స్‌తో రోజును ప్రారంభిస్తే ఆరోజంతా మీరు ఎనర్జిటిక్‌గా ఉండటమే కాకుండా తినాలన్న కోరిక తగ్గుతుంది. దీంతో బరువు కంట్రోల్‌లో ఉంటుంది.

బరువు తగ్గుతారు..

ముఖ్యంగా బరువు తగ్గాలనుకునేవారికి బెస్ట్ డ్రింక్ అని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ఇది తాగితే బెల్లీ ఫ్యాట్ కూడా కరుగుతుంది. నెయ్యి ఆహారాన్ని తేలిగ్గా జీర్ణం చేయడమే కాదు.. త్వరగా శక్తినిస్తుంది. దీన్ని కొవ్వు పదార్థంగా చూస్తాం కానీ.. జీర్ణక్రియను మెరుగుపరుస్తూ శరీరంలో పేరుకున్న కొవ్వును తగ్గిస్తుంది. అలా బరువును అదుపు చేయడంలోనూ సాయపడుతుంది. దేశీ నెయ్యి తినడం వల్ల చెడు కొలెస్ట్రాల్ తొందరగా కరిగిపోతుంది. అలాగే మంచి కొలెస్ట్రాల్ పెరుగుతుంది.

మానసిక ఆరోగ్యం..

నెయ్యిలో ఒమేగా 3 కొవ్వు యాసిడ్స్ నాడీ కణజాలాల పెరుగుదలకు, పనితీరుకు సహాయపడతాయి. హార్మోన్ల ఉత్పత్తిని కూడా మెరుగుపరుస్తుంది. దీంతో మీ మానసిక స్థితి స్థిరంగా, సంతోషంగా ఉండేందుకు తోడ్పడుతుంది.

జీర్ణం సాఫీగా..

'ఫ్రీ కాఫీ' తాగితే.. కడుపు సంబంధ సమస్యలు తగ్గుతాయి. కాఫీలో నెయ్యిని కలుపుకుని తాగితే జీర్ణక్రియ మెరుగ్గా జరుగుతుంది. జీర్ణక్రియకు అంతరాయం కలిగించే అమ్లాన్ని తటస్థం చేస్తుంది.

ఎప్పుడు తాగాలి..?

ఫ్రీ కాఫీని పరగడుపున తాగితే మంచిదని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. వ్యాయామానికి ముందు దీన్ని తీసుకుంటే శరీరానికి ఫ్యూయల్‌గా పని చేస్తుంది. రోజులో రెండుసార్లకు మించి మాత్రం ఈ కాఫీ తాగొద్దు. సాయంత్రం 5 తర్వాత దీన్ని తీసుకోవద్దు. నిద్రలేమి సమస్య వచ్చే ప్రమాదం ఉంది.

రోగాలను అదుపులో ఉంచగలిగే వేరుశెనగ

పల్లీలు తగిన మోతాదులో తినడం వల్ల చెడు కొలెస్ట్రాల్ తగ్గుతుందని, శరీరంలో మంచి కొలెస్ట్రాల్ పెరుగుతుందని ఇవి గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుందని అంటున్నారు నిపుణులు. ఇంకా ఎన్నో అధ్యయనాలను బట్టి పల్లీల్లో రక్తపోటు స్థాయిలను తగ్గించే సామర్థ్యాన్ని కలిగి ఉన్నాయని సూచించాయి. మోనోశాచురేటెడ్ కొవ్వులు, ఫైబర్, ప్రోటీన్స్ ఎక్కువగా ఉండడం వల్ల వేరుశనగ గుండెకి మంచిదని చెబుతారు. అదనంగా, ఇది రెస్వరాట్రాల్, అమైనో ఆమ్లాల వంటి యాంటీ ఆక్సిడెంట్స్‌ని కలిగి ఉన్నాయి. ఇవి ధమనుల లోపలి పొరను అథెరోస్క్లెరోసిస్ అని పిలిచే సమస్య నుండి రక్షిస్తాయి. ఇది కొవ్వులు, కొలెస్ట్రాల్, ధమని గోడలపై మరియు ఇతర పదార్థాలను నిర్మిస్తాయి.

షుగర్ పేషెంట్స్‌కి.. షుగర్ విషయంలోనూ పల్లీలు బెస్ట్ అని చెబుతున్నారు నిపుణులు. వీటిని స్నాక్స్‌గా హ్యాపీగా తినొచ్చు. పోషకాలతో నిండి ఉంటుంది. ఎటువంటి అనారోగ్యకరమైన కొవ్వులు ఉండవు. రక్తంలో చక్కెర స్థాయిలను అదుపులో ఉంచుతుంది. అదనంగా పల్లీలలో మెగ్నీషియం కూడా ఉంటుంది. ఇది శరీరంలో ఇన్సులిన్ ప్రతిస్పందనలను నియంత్రించడంలో సహాయపడతాయి. ఇన్సులిన్ రక్తంలో చక్కెర శరీర కణాలలోకి ప్రవేశించడానికి సహాయపడుతుంది. ఈ కారణంగా అది శక్తిగా మార్చబడుతుంది.

క్యాన్సర్స్‌కి మేలు..

ముందుగానే చర్చించినట్లుగా పల్లీలు ఆరోగ్యకరమైన కొవ్వులకి మంచి మూలం. ఇవి ఒలీక్ ఆమ్లాల నుండి వస్తాయి. ఆలివ్ నూనెలో కనిపించే సమ్మేళనం ఇదే. పల్లీలలోని ఈ ప్రత్యేక లక్షణం కణాలలో వాపు, ఫ్రీరాడికల్స్‌తో పోరాడేందుకు సహాయపడుతుంది.

పల్లీలను తినడం వల్ల కొన్ని రకాల క్యాన్సర్స్‌ని తగ్గించవచ్చని అధ్యయనాలు చెబుతున్నాయి. ఇది గణనీయమైన మొత్తంలో ప్రోటీన్, విటమిన్ ఈ కంటెంట్‌ని కలిగి ఉంది. రెస్వెరాట్రాల్‌కి అద్భుత మూలం. మరో పాలిఫెనోల్ యాంటీ ఆక్సిడెంట్. ఇది క్యాన్సర్ ప్రమాదాన్ని తగ్గిస్తుంది.

బరువు తగ్గడం..

పల్లీల్లో హై ప్రోటీన్, ఫైబర్ కంటెంట్ ఉంటుంది. వీటిని తినడం వల్ల బరువు తగ్గుతారు. ఈ రెండు పోషకాలు కూడా బరువుని తగ్గించడంలో కీ రోల్ పోషిస్తాయి. మొదటిది శక్తిని సహాయపడగా, రెండోది శరీరంలో సంతృప్తి స్థాయిలను పెంచుతుంది. అనారోగ్యకరమైన, కేలరీలు అధికంగా ఉండే ఆహారాలను దూరంగా ఉంచుతుంది.

ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవడం మంచిది. కానీ, హెల్దీ ఫుడ్ కూడా ఎక్కువగా తినడం మంచిది కాదు

అలర్జీలు..

ఇది పల్లీలకు వర్తిస్తుంది. అత్యంత పోషకాలను కలిగి రుచిగా ఉన్న ఈ పల్లీలను ఎక్కువగా తినడం వల్ల కొన్ని సమస్యలు వస్తాయి. ఐరన్, జింక్, మాంగనీస్, కాల్షియం వంటి ఇతర ఖనిజాల శోషణని నిరోధించడం నుండి మీ బరువు తగ్గించే లక్ష్యాలను ధ్వంసం చేయడం వరకు, జీర్ణ సమస్యలను కలిగించడం వరకు ఎక్కువ పల్లీలు తినడం వల్ల వస్తాయి. దీని వల్ల మీ ఆరోగ్యానికి మంచిది కాదు.

అదే విధంగా, పల్లీలు తినడం కొంతమందికి పడవు. అలర్జీ వస్తుంది. ఉదాహరణకు పల్లీలు తింటే ముక్కు కారటం, గొంతు నొప్పి, చర్మసమస్యలు, జీర్ణ సమస్యలు, శ్వాస అడకపోవడం ఇలాంటివి.

రోజుకి 42 గ్రాములు అంటే దాదాపు 16 పల్లీలు తింటే చాలట. కొందరు రోజులో గుప్పెడు తినడం మంచివని చెబుతున్నారు. ఏది ఏమైనా ఏదైనా కూడా మితంగా తింటే మంచిదే. అదే విధంగా, ఒక్కొక్కరి శరీరం ఒక్కో తత్వం. అందుకే మీ శరీర తత్వాన్ని బట్టి రోజులో ఎంత తినాలో మీ న్యూట్రిషనిస్టుని కనుక్కుని తినడం మంచిది.

వ్యాయామంతో మానసిక ఆరోగ్యం

జీవితంలో వ్యాయామం ఎంత ముఖ్యమో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. వ్యాయామం జీవితంలో భాగం కావాల్సిందే. దానిని అలవాటుగా చేసుకున్నప్పుడే శారీరకంగా, మానసికంగా ఆరోగ్యంగా ఉండవచ్చు. వర్కౌట్ కు జిమ్ పర్యాయపదంగా మారింది. ఇంట్లో జిమ్ కావొచ్చు.. లేదా బయట కమర్షియల్ జిమ్ కావొచ్చు.

చాలా మంది ప్రజలు అవుట్‌డోర్ జిమ్‌లలో వర్కవుట్ చేయాలని మాట్లాడుతున్నారు. ఇండోర్ జిమ్‌లలో లేదా అవుట్‌డోర్ జిమ్‌లలో వ్యాయామం చేయడం మంచిదా? వాటిలో ప్రతి దాని ప్రయోజనాలు మరియు అప్రయోజనాలు తెలుసుకోవడం సరైన ఎంపిక చేసుకోవడంలో మీకు సహాయపడుతుంది.

అవుట్‌డోర్ జిమ్‌ల ప్రయోజనాలు

ఆరుబయట వ్యాయామం చేసే వ్యక్తులపై జరిపిన అధ్యయనాలు అవుట్‌డోర్ జిమ్‌లలో పని చేయడం వల్ల చాలా ప్రయోజనాలు ఉన్నాయని తేలింది. అవి ఏంటంటే:

1. తగినంత సూర్యరశ్మిని పొందడం

మీరు ఆరుబయట వ్యాయామం చేస్తుంటే, సూర్యకాంతిలో ఉండటం వల్ల కలిగే ప్రయోజనాలను పొందడం ప్రధాన ప్రయోజనాల్లో ఒకటి. అదనంగా, స్వచ్ఛమైన మరియు సహజమైన గాలి మనస్సు మరియు శరీరానికి శక్తినిస్తుంది. విటమిన్-డి లోపంతో బాధపడుతున్న అనేక మంది వ్యక్తులతో, అవుట్‌డోర్ జిమ్‌లు ట్రైనీలకు చాలా అవసరమైన విటమిన్ డిని పొందడానికి అవకాశం కల్పిస్తాయి. సూర్యరశ్మి కూడా కండరాలను ఉత్తేజపరచడంలో సహాయపడుతుంది. కణజాలాల ఆక్సీకరణలో సహాయపడుతుంది.

2. మానసిక ఆరోగ్యానికి అవుట్‌డోర్ జిమ్‌లు మంచివి

హ్యాపీ హార్మోన్లు అయిన ఎండార్ఫిన్లు వ్యాయామం చేసే సమయంలో విడుదల అవుతాయి. వ్యాయామం తర్వాత మంచి అనుభూతి చెందడానికి ఇది ప్రధాన కారణం. ప్రకృతి మధ్య పని చేయడం ఎండార్ఫిన్‌లపై ఎక్కువ ప్రభావం చూపుతుంది. మనస్సుపై తక్కువ సమయంలో మంచి ప్రభావాన్ని చూపుతుంది.

3. ఒత్తిడిని, రక్తపోటును తగ్గిస్తుంది

ఆరుబయట శారీరక శ్రమ చేయడం వల్ల రక్తపోటు తగ్గుతుంది. హృదయ స్పందన రేటును కూడా ఆప్టిమైజ్ చేస్తుంది. ఇంటి లోపల వ్యాయామం చేయడంతో పోలిస్తే, ప్రకృతితో మీకు ఉన్న అనుబంధం కారణంగా బాహ్య వ్యాయామాలు తక్కువ శ్రమతో కూడుకున్నవిగా అనిపిస్తాయి.

4. నిద్రలేమిని తగ్గిస్తుంది

వ్యాయామం, అది ఇండోర్ లేదా అవుట్ డోర్ అయినా నిద్ర నాణ్యతను మెరుగుపరచడంలో సహాయపడుతుంది. మంచి మోతాదులో శారీరక శ్రమతో పాటు స్వచ్ఛమైన గాలి మరియు తగినంత సూర్యరశ్మిని పొందడం వల్ల నిద్రలేమి ఉన్న వ్యక్తులలో అవుట్ డోర్ జిమ్‌లు మరింత ప్రయోజనకరంగా ఉంటాయి. ఇది నిద్ర నాణ్యతను మెరుగుపరచడంలో సహాయపడుతుంది.

5. ప్రకృతితో కనెక్ట్ కావడానికి మీకు సహాయం చేస్తుంది

అవుట్‌డోర్ జిమ్‌లో వ్యాయామం చేయవచ్చు లేదా జాగింగ్ పార్క్, కొండలు లేదా ఇతర ప్రకృతి ప్రదేశాలలో ఇంటెన్సివ్ ట్రైనింగ్ సెషన్ చేయవచ్చు. మీరు అలా చేసినప్పుడు మీరు ప్రకృతితో అనుబంధం పొందుతారు.

6. మెరుగైన పనితీరు

అవుట్‌డోర్ వర్కౌట్ పార్క్‌లో పని చేయడం మరింత ప్రయోజనకరంగా ఉంటుంది. ఎందుకంటే ఇది మెరుగైన పనితీరును అందించడంలో మీకు సహాయపడుతుంది. ఆరుబయట వ్యాయామం చేస్తున్నప్పుడు, శరీరం వేడెక్కుతుంది. హృదయ స్పందనను పెంచుతుంది. రక్తపోటును తగ్గిస్తుంది. తద్వారా మీరు మెరుగ్గా పని చేయడానికి సహాయపడుతుంది. మీరు సహజమైన సూర్యకాంతి మరియు వేడిలో ఉన్నందున, మీకు చాలా చెమట పడుతుంది మరియు అది మీ లక్ష్యాలను వేగంగా చేరుకోవడానికి సహాయపడుతుంది.

ఇండోర్ జిమ్‌ల ప్రయోజనాలు 1. జిమ్ లో చాలా రకాల పరికరాలు ఉంటాయి కమర్షియల్ జిమ్‌లలో అనేక ఫిటెనెస్ పరికరాలు ఉంటాయి. ఇవి ట్రైనీలు వారు చేయాలనుకుంటున్న వర్కవుట్‌లో పాల్గొనడానికి సహాయపడతాయి. ఎలిప్టికల్, ట్రెడ్‌మిల్స్, కేబుల్స్, పుల్లీలు, బెంచ్ ప్రెస్ మరియు ఇంకా చాలా ఉంటాయి. ఇవన్నీ ఒకే చోట అందుబాటులో ఉంటాయి. బహిరంగ వ్యాయామశాలల గురించి కూడా చెప్పలేము.

2. మోటివేషనల్ గ్రూప్ క్లాసులు ఇండోర్ జిమ్‌లలో అనేక సమూహ తరగతులు ఉంటాయి. అవి తమ ఉత్తమమైన వాటిని అందించడానికి ప్రేరేపిస్తాయి. ఒంటరిగా చేయడంతో పోలిస్తే, సమూహ తరగతులు మరింత సరదాగా ఉంటాయి మరియు మిమ్మల్ని మీరు సవాలు చేసుకోవడంలో సహాయపడతాయి.

3. జిమ్ సౌకర్యాలు ఈ రోజుల్లో చాలా జిమ్‌లు హాట్ షవర్లు, ఆవిరి స్నానాలు, హాట్ టబ్‌లు, ఆవిరి గదులు మరియు మసాజర్‌లతో సహా అనేక సౌకర్యాలను అందిస్తాయి. ఇది వ్యాయామం తర్వాత బ్యూస్‌ను ఓడించడానికి గొప్ప మార్గం. వర్కవుట్ చేయడం తక్కువ విసుగును కలిగిస్తుంది.

4. నియంత్రిత వాతావరణంలో వ్యాయామం అవుట్‌డోర్ ఫిటెనెస్ వ్యాయామం మీకు సహజ కాంతి మరియు స్వచ్ఛమైన గాలి యొక్క ప్రయోజనాలను అందిస్తుంది. అయితే సమస్య ఏమిటంటే వాతావరణం ప్రతిరోజూ ఒకేలా ఉండదు. ఇది చాలా వేడిగా లేదా చాలా చల్లగా ఉండి వ్యాయామానికి అనువైనది కాని రోజులు ఉంటాయి. ఇండోర్ జిమ్‌లో పర్యావరణాన్ని నియంత్రించవచ్చు.

ఆరుబయట ఎప్పుడు శిక్షణ ఇవ్వాలి? వేసవి, వసంతకాలంలో వాతావరణం వెచ్చగా మరియు ఎండగా ఉన్నప్పుడు మరియు తగినంత స్వచ్ఛమైన గాలి ఉంటుంది. మీరు ఏ రకమైన పరికరాలను ఉపయోగించకుండా మరియు ఎక్కువ డబ్బు ఖర్చు చేయకుండా బరువు తగ్గడం మరియు కండరాలను నిర్మించడం కోసం పని చేయాలని చూస్తున్నట్లయితే, బహిరంగ కాలిస్థెనిక్స్ జిమ్ అనువైనది. మీరు ఇండోర్ వ్యాయామాల రొటీన్ నుండి విరామం తీసుకోవాలనుకుంటే, అవుట్‌డోర్ వ్యాయామాలను ప్రయత్నించండి. ఇండోర్ జిమ్‌ల మాదిరిగానే, అవుట్‌డోర్ క్రాస్‌ఫిట్ జిమ్, అవుట్‌డోర్ కాలిస్థెనిక్స్ జిమ్ మరియు మరిన్ని వంటి అనేక రకాల అవుట్‌డోర్ వర్కౌట్‌లు ఉన్నాయి.

కమర్షియల్/ఇంట్లో జిమ్ ఎప్పుడంటే? మీ ప్రదేశంలో వాతావరణం చాలా వేడిగా లేదా చాలా చల్లగా ఉంటే. మీరు సహజమైన సెట్టింగ్‌లలో పని చేయడం కంటే నియంత్రిత వాతావరణాన్ని కలిగి ఉండాలనుకుంటే. శరీరంలోని నిర్దిష్ట భాగాలను వ్యాయామం చేయడానికి మీకు వివిధ రకాల జిమ్ పరికరాలు అవసరమైతే. మీకు శిక్షణ కోసం ధృవీకరించబడిన శిక్షకుడు అవసరమైతే. ఇండోర్ వర్కౌట్ కంటే అవుట్‌డోర్ జిమ్‌లు మెరుగ్గా ఉన్నాయా అనేది మీరు చెతుకుతున్న దానిపై ఆధారపడి ఉంటుంది. స్థానం, వాతావరణం మరియు ప్రాధాన్యత ఆధారంగా ఒకటి మరొకదాని కంటే బాగా సరిపోతుంది. ఫిటెనెస్ కోసం ఒక-పరిమాణ పరిష్కారం లేనందున, వాటిలో దేనినీ మినహాయించవద్దు.

ఆహారమే ఆరోగ్యం

ప్రతి మనిషి యొక్క గుండె ఆరోగ్యం వారి వారి ఆహారపు అలవాట్ల మీదే ఆధారపడి ఉంటుంది. మనం తీసుకునే మంచి ఆహారమే మనల్ని ఎలాంటి అనారోగ్య సమస్యలు లేకుండా చేస్తుంది. కొన్నిసార్లు సరైన ఆహారం దొరక్క చాలా ఇబ్బందులు పడుతుంటాం. మనకు కొట్ట ఆస్తి ఉన్నా ఆరోగ్యం బాగాలేకపోతే ఏమి చేయలేము. డబ్బున్న వాళ్లకు మంచి ఆహారం కంటే ప్రాసెస్ చేయడిన, అధిక క్యాలరీలతో కూడిన ఆహారమే ఎక్కువగా దొరుకుతుంటుంది. ఇలాంటి వాటి వల్ల భవిష్యత్తులో అనేక రకాల అనారోగ్య సమస్యలు చుట్టుముట్టే అవకాశం ఉంటుంది. ఊబకాయం, అధిక రక్తపోటు, అధిక కొలెస్ట్రాల్‌ను ప్రోత్సహిస్తుంది. అలాగే అంతిమంగా ప్రాణాంతక గుండె జబ్బులను కూడా వృద్ధి చేస్తుంది.

మీ గుండెను ఆరోగ్యంగా ఉంచుకోవడానికి, మీ ప్రధాన భోజనంగా మీరు ఏమి తింటున్నారో, తాగుతున్నారో వాటిపైనే ఆధారపడి ఉంటుంది. అందుకే వాటిపై చాలా జాగ్రత్త వహించాలి. శీతల పానీయాలు, పండ్ల రసాలు, టీ, కాఫీలు... డ్రై ఫ్రూట్స్, హెల్‌గ్రెయిన్ ఫుడ్స్ లేదా గ్రీన్ వెజిటేబుల్స్ తింటారు చాలా మంచి. కానీ మీరు తినే ఆహారం మీ గుండెపై ప్రభావం చూపుతుంది. ఆహారం గుండె ఆరోగ్యంలో ప్రధాన పాత్ర పోషిస్తుంది. అలాగే పేలవమైన లేదా అసమతుల్య ఆహారం మీ గుండె జబ్బుల ప్రమాదాన్ని పెంచుతుంది. వాస్తవానికి కొన్ని ఆహారాలు రక్తపోటు, ట్రైగ్లిజరైడ్స్, కొలెస్ట్రాల్ స్థాయిలు మరియు వాపును ప్రభావితం చేస్తాయి. ఇవన్నీ గుండె జబ్బులకు ప్రమాద కారకాలు. ఈ వరల్డ్ హార్ట్ డే 2022 రోజున మెరుగైన గుండె ఆరోగ్యం కోసం మనం తినేవాటిని మరియు దూరంగా ఉంచాల్సిన ఆహారపదార్థాలు ఏంటో మనం ఇప్పుడు తెలుసుకుందాం.

గుండె ఆరోగ్యానికి తప్పనిసరిగా ఆహారాలు... 1. నానబెట్టిన బాదం.. ప్రతిరోజూ ఒక గుప్పెడు బాదంపప్పులు మంచి గుండె ఆరోగ్యానికి కీలకం. ఆరోగ్యకరమైన ఆహారంలో బాదాన్ని చేర్చడం చాలా మంచిది. బాదం శరీరం మొత్తంలో ఉన్న, ఎల్డిఎల్ కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తుంది. అలాగే గుండెకు హాని కలిగించే మంట స్థాయిలను తగ్గిస్తుంది. న్యూట్రియంట్స్ జర్నల్‌లో ప్రచురితమై భారతీయ పోషకాహార మరియు హృదయ సంబంధ నిపుణుల బృందం చేసిన సమీక్ష ఇదే విషయాన్ని నొక్కి చెప్పింది. ప్రతి రోజూ బాదం పప్పును తీసుకోవడం వల్ల భారతీయులలో హృదయ సంబంధ వ్యాధులకు అత్యంత ముఖ్యమైన ప్రమాద కారకాల్లో ఒకటైన డైస్లిపిడెమియాను తగ్గించవచ్చని సూచించింది. జర్నల్ ఆఫ్ ది అమెరికన్ హార్ట్ అసోసియేషన్‌లో ప్రచురించబడిన ఒక అధ్యయనం ప్రకారం, మొత్తం ఆరోగ్యకరమైన ఆహారంలో భాగంగా రోజువారీ 42 గ్రాముల బాదం పప్పులను తీసుకుంటే, అనేక గుండె జబ్బుల ప్రమాద కారకాలు మెరుగుపడతాయి. ఈ విధంగా ప్రతి రోజూ కొన్ని బాదం పప్పులను అల్పాహారంగా తీసుకోవడం వల్ల అనేక రకాల ప్రయోజనాలు ఉంటాయి. మీరు బాదంపప్పును ప్రీ-వర్కౌట్ స్నాక్‌గా లేదా ఆరోగ్యకరమైన నిద్రవేళ స్నాక్‌గా తీసుకోవడం అలవాటు చేసుకోవచ్చు. బాదం పప్పులు ప్రయాణంలో కూడా సులభంగా తీసుకువెళ్లి తినవచ్చు.

2. ఆకుపచ్చ కూరగాయలు.. ఆకుపచ్చ ఆకు కూరలు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. వారంలో రెండు మూడు సార్లు అయినా మీరు ఆకకూర తినాల్సిందేనని ఆహార నిపుణులు చెబుతున్నారు. ఆకు కూరలు ఎక్కువగా తినడం వల్ల గుండె జబ్బులు వచ్చే ప్రమాదం 16% వరకు తగ్గుతుందట. విటామిన్లు, ఖనిజాలు మరియు యాంటీఆక్సిడెంట్ల సమూహాన్ని ఆకుపచ్చ ఆకు కూరల్లో మనం అధికంగా చూడవచ్చు. అదనంగా, అవి చాలా నైట్రేట్‌లను కలిగి ఉంటాయి. ఇది రక్త నాళాలను విస్తరించడానికి సహాయపడే సమ్మేళనం. తద్వారా ఆక్సిజన్ అధికంగా ఉన్న రక్తం మీ గుండెకు ప్రవహిస్తుంది. వాటిలో ముఖ్యమైన స్థాయి డైటరీ నైట్రేట్‌లు కూడా ఉన్నాయి. ఇవి రక్తపోటును తగ్గించడానికి, ధమనుల దృఢత్వాన్ని తగ్గించడానికి మరియు రక్త నాళాల లైనింగ్ కణాల పని తీరును మెరుగుపరుస్తాయి.

3. తృణధాన్యాలు.. మీ భోజనంలో కచ్చితంగా తృణధాన్యాలు చేర్చండి. తృణ ధాన్యాలు ఎక్కువగా తీసుకోవడం వల్ల గుండె ఆరోగ్యం మెరుగుపడుతుంది. రోజుకు మూడు అదనపు తృణ ధాన్యాలు తీసుకోవడం వల్ల గుండె జబ్బులు వచ్చే ప్రమాదం 22% తక్కువగా ఉంటుంది. ఈ రోజుల్లో, హెల్తీ పీట్ రకాల్లో వచ్చే అనేక కార్బోహైడ్రేట్ ప్రత్యామ్నాయాలు ఉన్నాయి. అదనంగా, సెలీనియం, థయామిన్ (విటమిన్ B1), రిబోఫ్లావిన్ (విటమిన్ B2), నియాసిన్ (విటమిన్ B3), ఫోలేట్ (విటమిన్ B9), మెగ్నీషియం మరియు ఇనుముతో సహా విటమిన్లు మరియు ఖనిజాల సంపద తరచుగా ఉంటాయి.

తినకూడని ఆహారాలు.. 1. ప్రాసెస్ చేసిన మాంసం... ప్రాసెస్ చేసిన మాంసాహారాలకు వీలైనంత దూరంగా ఉండండి. ప్రాసెస్ చేసిన మాంసం మరియు నైట్రేట్ వంటి ప్రిజర్వేటివ్‌లు ఊపిరితిత్తులకు హానికరం. అదనంగా అవి ఊబకాయానికి కూడా కారణమవుతాయి. ఉప్పు, నైట్రేట్లు లేదా ఇతర సంరక్షణకారులతో భద్ర పరచబడిన మాంసాలను ప్రాసెస్ చేసిన మాంసాలుగా పరిగణిస్తారు. ప్రాసెస్ చేసిన మాంసాలు గుండెకు అత్యంత హానికరమని దీర్ఘ కాలిక పరిశీలనా పరిశోధనలు సూచిస్తున్నాయి.

2. ప్యాకింగ్ చేసిన ఆహారాన్ని అస్సలే తినొద్దు.. ప్యాంట్రీలో ఉన్న అన్ని ప్యాక్ చేసిన ఆహారాన్ని అస్సలే తినకూడదు. 10% ఎక్కువ అల్ట్రా-ప్రాసెస్ చేయబడిన ఆహారాలను తీసుకోవడం వల్ల హృదయ సంబంధ వ్యాధులు, కరోనరీ హార్ట్ డిసీజ్ మరియు సెరెబ్రోవాస్కులర్ వ్యాధులు వచ్చే ప్రమాదం 10% లేదా అంతకంటే ఎక్కువ పెరుగుతుందని కనుగొనబడింది. విస్తృతమైన ప్రాసెసింగ్‌కు గురైన ఆహారాలు తరచుగా హానికరమైన చక్కెర, సోడియం మరియు కొవ్వును కలిగి ఉంటాయి. ఈ పదార్థాలు మనం తినే ఆహారం యొక్క రుచిని మెరుగుపరుస్తాయి కానీ వాటిని ఎక్కువగా చేర్చడం వలన ఊబకాయం, గుండె జబ్బులు, అధిక రక్తపోటు మరియు మధుమేహం వంటి ప్రధాన ఆరోగ్య సమస్యలు వస్తాయి.

3. ఎరేటెడ్, చక్కెర పానీయాలు తీసుకోవద్దు.. ఏ రకమైన ఎరేటెడ్, చక్కెర పానీయాలు తీసుకోవడం మానేయడం మంచిది. అత్యంత ప్రాసెస్ చేయబడిన మరియు శుద్ధి చేసిన పిండి పదార్థాలు చేసే విధంగానే చక్కెర పానీయాలు గుండెకు హాని చేస్తాయి. చక్కెర పానీయాలు అధిక శుద్ధి మరియు ప్రాసెస్ చేయబడిన పిండి పదార్థాల ఇతర ప్రతికూల ప్రభావాలకు అదనంగా బరువు పెరిగే ప్రమాదాన్ని పెంచుతాయి.

అనాథలను ఆప్యాయంగా పలకరించిన జగన్ దంపతులు

అమరావతి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సారథ్యంలో రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికి ఇవ్వాళ్టితో నాలుగు సంవత్సరాలు పూర్తయ్యాయి. 2019లో ఇదే రోజున వైఎస్ జగన్.. విజయవాడలోని ఇందిరా ప్రియదర్శిని ఆడిటోరియంలో ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. ముఖ్యమంత్రిగా నాలుగేళ్ల కాలాన్ని ఆయన పూర్తి చేసుకున్నారు.

ఈ సందర్భాన్ని పురస్కరించుకుని రాష్ట్రవ్యాప్తంగా వైఎస్ఆర్సీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున సంబరాలను జరుపుకుంటున్నారు. నియోజకవర్గాల్లో పార్టీ జెండాను ఆవిష్కరిస్తున్నారు. సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. రక్తదాన శిబిరాలను ఏర్పాటు చేశారు. పలువురు మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు ఈ కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. బైక్ ర్యాలీలను ఏర్పాటు చేశారు.

విజయవాడ రాఘవయ్య పార్క్ సమీపంలోని మిషనరీస్ ఆఫ్ చారిటీ నిర్మల్ హృదయ్ భవనాన్ని వైఎస్ జగన్ దంపతులు ప్రారంభించారు. అక్కడి మదర్ థెరిస్సా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా నిర్మల్ హృదయ్ భవన్‌లోని అనాథ పిల్లలు, వృద్ధులతో ముఖ్యమంత్రి దంపతులు ముచ్చటించారు. వారితో ఫొటోలు దిగారు. నిర్మల్ హృదయ్ భవన్ ప్రాంగణంలో కొత్తగా నిర్మించిన హెూమ్ ఫర్ సిక్ అండ్ డైయింగ్ డెస్టిట్యూట్స్ భవనాన్ని ప్రారంభించారు.

నిర్మల్ హృదయ్ భవన్‌లో నివసించే అనాథ పిల్లలతో రిబ్బన్ కట్ చేయించారు జగన్. శిలాఫలకాన్ని కూడా వారితోనే ఆవిష్కరింపజేశారు. ఈ ఉదయం తాడేపల్లిలోని తన క్యాంప్ కార్యాలయం నుంచి రోడ్డు మార్గంలో బయలుదేరిన ఆయన నేరుగా రాఘవయ్య పార్క్ వద్దకు చేరుకున్నారు. నిర్మల్ హృదయ్‌భవన్‌కు వెళ్లారు. నిర్వాహకులు వారికి ఘనంగా స్వాగతం పలికారు.

ఈ సందర్భంగా నిర్మల్ హృదయ్‌భవన్‌లోని అనాథ పిల్లలు, వృద్ధులతో ముఖ్యమంత్రి దంపతులు ముచ్చటించారు. వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్న అనంతరం అనాథ పిల్లలు, వృద్ధులతో ఫొటోలు దిగారు. నిద్రపోతున్న ఓ చిన్నారిని తన చేతుల్లోకి తీసుకుని జగన్ ఆప్యాయంగా ముద్దాడటం ఆకట్టుకుంది. అక్కడ ఉన్నంతసేపు పిల్లలతో సరదాగా గడిపారు జగన్ దంపతులు.

టీడీపీ మ్యానిఫేస్టో ఢిల్లీ సెట్ మాదిరిగా ఉందా...?

తెలుగుదేశం పార్టీ ఎంతో ఊరించి రిలీజ్ చేసిన మొదటి విడత మ్యానిఫేస్టో ఇపుడు చూస్తే పెద్దగా కిక్ ఇవ్వలేదని అంటున్నారు. దానికి కారణం అందులో ఉన్న అన్ని అంశాలు అక్కడా ఇక్కడా ఏర్చి కూర్చి పెట్టినవే. పైగా ఉచిత హామీలు అందేనే విరక్తి కలిగేలా ఏపీలో రాజకీయ వాతావరణం ఉన్న వేళ తెలుగుదేశం కొత్త సీసాలో పాత సారా మాదిరిగా ఇదిగో హామీలు కుమ్మరించాం అంటూ జనాలను మెస్మరైజ్ చేయాలనుకుని బొక్క బోర్లాపడింది అంటున్నారు.

ఇక ఎంతో శోధించి సాధించామని మేధావులను పెట్టి మరీ నెలల తరబడి బుర్రలు బద్దలు కొట్టుకుని మరీ మ్యానిఫేస్టో తయారు చేశామని తెలుగుదేశం ఎంత చెప్పుకున్నా అది రీమేక్ సినిమా మాదిరిగా పాత వాసనలు కొడుతోంది అని అంటున్నారు. దేశంలోనూ ఏపీలోనూ అమలవుతున్న అనేక సక్సెస్‌ఫుల్ పథకాలను ఏర్చి కూర్చి ఇదే మా మ్యానిఫేస్టో అని ఆడంబరంగా తెలుగుదేశం రిలీజ్ చేసింది.

దాంతో ఈ మ్యానిఫేస్టోను చూసిన వారు అంతా అతుకుల బొంతలా ఉందని ఢిల్లీ సెట్ మాదిరిగా ఉందని కామెంట్స్ చేస్తున్నారు. ఢిల్లీ సెట్ అంటే ఆ పార్టీ ఈ పార్టీ అందులో ఇందులో తెచ్చి అసెంబ్లింగ్ చేయడం అన్న మాట. అంటే అందులో పార్టీలు ఏవీ ఒరిజినల్ కావు అలా అతికించి చేసే మ్యాజిక్ మాదిరిగానే టీడీపీ ఎన్నికల మ్యానిఫేస్టో ఉందని అంటున్నారు.

దీని మీదనే ఇపుడు పెద్ద ఎత్తున చర్చ సాగుతోంది. మ్యానిఫేస్టో అంటే ఒక నిబద్ధత చిత్తశుద్ధి ఉండాలని పైగా పార్టీకి ఆత్మ లాంటి విధానాలు కొన్ని ఉంటాయని వాటికి సరిపోలి ఉన్నాయా లేదా అని చెక్ చేసుకోవాలని అంటున్నారు. అయితే తెలుగుదేశం పార్టీ నాలుగు దశాబ్దాలుగా కొనసాగుతున్నా కూడా విధానాల పరంగా చూస్తే గాలివాటాన్నే నమ్ముకుంది అన్న చర్చ అయితే సాగుతోంది.

దక్షిణాదిన ప్రాంతీయ పార్టీలలో సీనియర్ అయిన డీఎంకేకి ఒక విధానం ఉంది. హిందీ వ్యతిరేకత. ద్రవిడ భావజాలం వ్యాప్తి ప్రాంతీయ పిడి వాదం ఇలా చాలా ఆ పార్టీకి ఆత్మగా ఉన్నాయి. తెలుగుదేశం పెట్టినపుడు కూడా దానికి చాలా ఆశయాలను ముందు పెట్టారు. చంద్రబాబు చేతిలోకి టీడీపీ వెళ్లాక ఆయన అపకాశాన్ని బట్టి సంక్రమం అంటారు మరో సందర్భంలో విజన్ అంటారు. అభివృద్ధి ముఖ్యమని అంటారు.

ఇలా డోలాయమానంలో ఒక సుదీర్ఘమైన రాజకీయ చరిత్ర ఉన్న పార్టీ ఉండడం వల్లనే ఇబ్బందులు వస్తున్నాయని అంటున్నారు. ఆరు నూరు అయినా మా విధానం ఇదే అని చాటి చెప్పాల్సిన చోట చతికిల పడడం ఢీలా పడడం అన్నది తెలుగుదేశం మ్యానిఫేస్టోలో స్పష్టంగా కనిపిస్తోంది. ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం అంటూ ఇచ్చిన హామీలో దొల్లత నం ఉంది. ఇది కూడా వేరే చోట్ల అమలు చేస్తున్నదే. అయితే అది ఎలా అమలవుతుందో కూడా స్టడీ చేశారా అన్న చర్చ వస్తోంది.

ఆర్టీసీ నష్టాలలో కష్టాలో ఉన్న వేళ ఇలాంటి హామీలు తగునా అన్నది కూడా మేధావుల మాటగా ఉంది. అసలు ఆర్టీసీని ప్రైవేట్ పరం చేయాలన్నది టీడీపీ అధికారంలో ఉన్నపుడు విధానంగా ఉంది. ఇపుడు వైసీపీ దాన్ని ప్రభుత్వ రంగంలో ఉంచింది. మరి టీడీపీ ఆర్టీసీ మీద తన అలోచనలు ఏంటో చెప్పలేదు. ఈలోగా హామీలు కురిపిస్తోంది.

ఇలాంటివే మరికొన్ని ఉన్నాయి. అమ్మ ఒడి స్కీం విషయం కూడా అలాగే ఉంది. ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలను చేర్చేందుకు ప్రోత్సహించేందుకు ఈ పథకం పెడితే బాగుంటుంది అని అంటున్నా జగన్ మాత్రం ప్రైవేట్ స్కూళ్లకు వర్తింపచేశారు ఇపుడు తల్లికి వందనం అంటూ టీడీపీ కూడా అదే రూట్లో వెళ్లడమే కాదు కాపీ కొడుతోంది అని అంటున్నారు.

రైతులకు ఏ ప్రభుత్వం వచ్చినా హామీలు తప్ప మేలు జరగడంలేదు ఇపుడు వారికి ఇవైనా వేలు ఏడాదికి ఇస్తామని చెప్పే హామీ మభ్యపెట్టడమే అంటున్నారు. యూత్ కి నిరుద్యోగ భృతి హామీ ఇచ్చి ఒకసారి ఫెయిల్ అయిన టీడీపీ మళ్లీ దాన్ని భుజానికి ఎత్తుకుంది అంటే హామీల విషయంలో లైట్ తీసుకుంటున్నారా లేక ఎన్నికలలో గెలుపే టార్గెట్ గా ఏమైనా చేస్తామని చెప్పడలచారా అన్నదే చర్చగా ఉంది. మనది వెల్ఫేర్ స్టేట్ అని రాజ్యాంగం లో రాసుకున్నామని బరితెగించి హామీలు కుమ్మరిస్తే చివరికి తీపి కూడా చేదు, చేటు అవుతుందని చంద్రబాబు వంటి అనుభవశాలి గుర్తించకపోవడమే దారుణం అంటున్నారు.

ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణానికి మరోసారి భరోసా

బెంగళూరు: కర్ణాటకలో అధికారంలోకి రావడానికి కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన కీలక హామీల్లో ఒకటి- రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం. దీనితో పాటు ప్రతి ఇంటికీ ప్రతినెలా 500 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ సరఫరా, ప్రతి మహిళకూ ప్రతినెలా 2,000 రూపాయల నగదు బదిలీ, తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి కుటుంబానికీ 10 కేజీల ఉచిత బియ్యం వంటివి ఉన్నాయి.

వాటిని తన మేనిఫెస్టోలో కూడా పొందుపరిచి, ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన వెంటనే ముఖ్యమంత్రి సిద్ధరామయ్య ఆయా హామీలను అమలు చేయడానికి ఉద్దేశించిన ప్రతిపాదనలపై సంతకం చేశారు. తొలి కేబినెట్‌లోనే ఆ ఫైళ్లను క్లియర్ చేశారు. వాటిని అమలు చేయడానికి అవసరమైన మార్గదర్శకాల రూపకల్పనపై కేఎస్ఆర్టీసీ సహా సంబంధిత శాఖల అధికారులు కసరత్తు చేస్తున్నారు. అవి కొలిక్కి రాగానే అమలు చేస్తామని చెబుతున్నారు.

ఇదే విషయాన్ని రవాణా శాఖ మంత్రి రామలింగారెడ్డి మరోసారి స్పష్టం చేశారు. కేఎస్ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు కల్పించాల్సిన ఉచిత ప్రయాణంపై ఎలాంటి ఆంక్షలు, నిబంధనలు విధించకుండా వంద శాతం అమలు చేస్తామని తేల్చి చెప్పారు. దీనికి సంబంధించిన మార్గదర్శకాలను రూపొందించే పనిలో ఉన్నామని స్పష్టం చేశారు. రెండు రోజుల్లో ఈ మార్గదర్శకాలను ఖరారు చేస్తామని వివరించారు.

బుధవారం ముఖ్యమంత్రి సిద్ధరామయ్య సారథ్యంలో మంత్రివర్గం సమావేశం కానుంది. ఈ అయిదు హామీలపై ఇందులో చర్చించనున్నారు. తొలి మంత్రివర్గ సమావేశంలోనే సిద్ధరామయ్య ఆయా హామీలకు సంబంధించిన ప్రతిపాదనలను అమలు చేయడానికి పచ్చజెండా ఊపిన నేపథ్యంలో ఈ 10 రోజుల పాటు ఆయా శాఖల అధికారులు మార్గదర్శకాలపై కసరత్తు చేశారు. పూర్తి నివేదికలను మంత్రులకు అందజేశారు.

బుధవారం జరిగే కేబినెట్‌లో ఈ నివేదికలు చర్చకు రానున్నాయి. మార్గదర్శకాల్లో ఏవైనా మార్పులు చేర్పులు ఉంటే వాటిని సవరించడం, ఆయా హామీల అమలుకు అయ్యే ఖర్చు గురించి బేరీజు వేసుకోవడం వంటి అంశాలపై సమగ్రంగా చర్చించిన అనంతరం అమలు తేదీని మంత్రివర్గం ప్రకటిస్తుంది. కేఎస్ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని జూన్ 1వ తేదీ నుంచి అమలు చేసే అవకాశాలు ఉన్నాయి.

మెగాస్టార్‌ను కలిసిన సీజీఎ మాజీ జేడీ లక్ష్మీనారాయణ

అమరావతి: సీబీఐ మాజీ జాయింట్ డైరెక్టర్ లక్ష్మీనారాయణ ఇంట్లో పెళ్లి బాజాలు మోగనున్నాయి. ఆయన కుమార్తె ప్రియాంక త్వరలో పెళ్లి పీటలు ఎక్కనున్నారు. ప్రస్తుతం పెళ్లి పనుల్లో తీరిక లేకుండా గడుపుతున్నారు. సన్నిహితులు, బంధుమిత్రులను కలిసి వివాహ శుభలేఖను అందించే కార్యక్రమాల్లో ఉన్నారు.

ఇందులో భాగంగా లక్ష్మీనారాయణ మెగాస్టార్ చిరంజీవిని కలిశారు. తన భార్య ఊర్మిళతో కలిసి హైదరాబాద్ జూబ్లీహిల్స్ రోడ్ నంబర్ 25లోని మెగాస్టార్ చిరంజీవి ఇంటికి వెళ్లారు. చిరంజీవి ఆయన భార్య సురేఖకు వివాహ శుభలేఖను అందజేశారు. ప్రియాంక పెళ్లికి రావాలంటూ ఆహ్వానించారు. దీనికి మెగాస్టార్ దంపతులు సానుకూలంగా స్పందించారు.

లక్ష్మీనారాయణ ఇదివరకే రాజకీయాల్లోకి అడుగుపెట్టిన విషయం తెలిసిందే. 2019 నాటి సార్వత్రిక ఎన్నికల్లో జనసేన పార్టీ తరపున విశాఖపట్నం లోక్‌సభ స్థానం నుంచి పోటీ చేశారు. సుమారు మూడు లక్షల ఓట్లతో మూడోస్థానంలో నిలిచారు. ఆ తరువాత రాజకీయాల్లో పెద్దగా క్రియాశీలకంగా లేరు. జనసేన నుంచి కూడా బయటికి వచ్చారు.

సామాజిక కార్యక్రమాల్లో విస్తృతంగా పాల్గొంటున్నారు లక్ష్మీనారాయణ. కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించిన విశాఖపట్నం ఉక్కు ఫ్యాక్టరీ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఉద్యమించారు కూడా. క్రౌడ్ ఫుండింగ్ ద్వారా నిధులను సమీకరించి- ఈ ప్లాంట్ ఎక్స్‌పెషన్ ఆఫ్ ఇంటరెస్ట్‌లో సైతం పాల్గొన్నారు. తెలుగు ఆత్మగౌరవానికి ప్రతీకగా భావించే వైజాగ్ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణకు అడ్డుపడాలంటూ ఏపీ, తెలంగాణ ప్రభుత్వాలకు పలు సూచనలూ చేశారాయన.

కేంద్ర ప్రభుత్వం ఇటీవలే 2,000 రూపాయల నోట్లను రద్దు చేయడాన్ని స్వాగతించారు. సకాలంలో రిజర్వు బ్యాంక్ ఈ చర్య తీసుకుందని, ఎన్నికల్లో డబ్బు ప్రభావాన్ని తగ్గించాలన్నది తన ప్రధానమైన డిమాండ్ అంటూ పేర్కొన్నారు. ఇంతకు ముందు పెద్ద నోట్ల రద్దు అనుభవం ఉన్న నేపథ్యంలో- ముందు జాగ్రత్త చర్యలను తీసుకోవాలని సూచించారు.

ఆర్ఎంపీల చికిత్సతో 30 రోజుల్లో 20 మంది మృతి

గ్రామాల్లో ఆర్ఎంపీలు వచ్చి రానీ వైద్యంతో సామాన్యుల యొక్క ప్రాణాలను తీస్తున్నారు. గతంలో ఆర్ఎంపీల యొక్క చికిత్స వికటించి మృతి చెందిన వారు చాలా మంది ఉన్నారు. ముఖ్యంగా గిరిజన ప్రాంతాల్లో ఆర్ఎంపీలు ఎంతో మంది ప్రాణాలతో ఆటలు ఆడుతున్నారు. సరైన ట్రైనింగ్ లేని ఆర్ఎంపీలు అన్ని జబ్బులకు ఒకే మందు తరహాలో చికిత్స చేయడం వల్ల ఎంతో మంది చిన్న సమస్యలతో కూడా మృతి చెందిన వారు ఉన్నారు.

ఇటీవల అదిలాబాద్ జిల్లాలోని బేల మండలంలో బెంగాల్ డాక్టర్ల వైద్యం అమాయకులైన 20 మంది ప్రాణాలను తీసింది. కేవలం 30 రోజుల్లో ఏకంగా 20 మంది కిడ్నీ సమస్యతో బాధపడుతూ మృతి చెందడం స్థానికంగా ఆందోళన కలిగిస్తోంది.

గిరిజనుల్లో ఎక్కువ శాతం మంది కాయ కష్టం చేసుకునే వారు ఉంటారు. వారికి అప్పుడప్పుడు కాలు నొప్పి లేదా మరేదో నొప్పి వస్తునే ఉంటుంది. ఆ సమయంలో ఆర్ఎంపీల వద్దకు వెళ్లడం ఏదో ఒక మందు తీసుకోవడం జరుగుతూ ఉంటుంది. వెంటనే నొప్పి తగ్గించడం కోసం ఆర్ఎంపీలు హై డోస్ ప్రమాదకర ఇంజక్షన్ ను ఇవ్వడం జరిగిందట.

ఈ మధ్య కాలంలో అలా హైడోస్ ఇంజక్షన్స్ తీసుకున్న వారిలో 20 మంది మృతి చెందినట్లుగా స్థానికులు చెబుతున్నారు. కొన్ని రోజుల క్రితం చనిపోయిన వారు అంతా కూడా నొప్పులతో బాధ పడుతూ ఆర్ఎంపీల వద్దకు వెళ్లిన వారే అంటూ కుటుంబ సభ్యులు మరియు స్థానికులు చెబుతున్నారు. ఈ విషయం ప్రస్తుతం జిల్లా ఆరోగ్య అధికారుల దృష్టికి రావడంతో ఎంక్వయిరీ మొదలు అయ్యిందట.

గడిచిన 30 రోజుల్లో 20 మంది కిడ్నీ సంబంధిత వ్యాధులతో మృతి చెందడంతో పాటు ఇంకా కూడా చాలా మంది కిడ్నీ సంబంధిత సమస్యలను ఎదుర్కొంటూ ఉన్నారని అధికారులు చెబుతున్నారు. ప్రస్తుతం వారికి మెరుగైన చికిత్స అందించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. కిడ్నీ సంబంధిత సమస్యలతో సంభవిస్తున్న మరణాల సంఖ్యను తగ్గించడానికి... సాధ్యం అయితే ఆపడానికి కూడా ఆరోగ్య అధికారులు ప్రయత్నాలు చేస్తున్నారు.

మొదట్లో ఆర్ఎంపీల యొక్క ఆగడాలను గురించి వైద్య ఆరోగ్య శాఖ అధికారులకు ఫిర్యాదు చేయగా పట్టించుకోలేదని, ఇప్పుడు చర్యలకు ఉపక్రమిస్తున్నట్లుగా తెలుస్తోంది. బాధిత కుటుంబాలను ప్రశ్నించి ఆర్ఎంపీల యొక్క వివరాలను అడిగి తెలుసుకుంటున్నారు.

దాంతో బెంగాల్ ఆర్ఎంపీలు సర్దేసుకుని పారిపోతున్నారని వార్తలు వస్తున్నాయి. మొత్తానికి ఆర్ఎంపీల యొక్క హై డోస్ చికిత్స ప్రాణాలకు ప్రమాదమని వెల్లడి అవ్వడంతో గ్రామాల్లో ఇకనైనా జాగ్రత్తగా ఉండాలని సూచిస్తున్నారు.

కరెంటు స్తంభాలు మార్చండి మహాప్రభో

నక్కపల్లి, (విశాఖ సమాచారమ్): నక్కపల్లి మండలం వేంపాడు గ్రామంలో యస్సి , మరియు బీసీ కాలనీల్లో సుమారు 30 సంవత్సరాలకు ముందే ఏర్పాటు చేసిన విద్యుత్ స్తంభాలు శిథిలావస్థకు చేరాయి వాటిని మార్చి కొత్త విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయాలని ఉస్కాక విద్యుత్ శాఖ ఏ ఈ వి.కృష్ణ కు వినతిపత్రం అందజేశారు. వేంపాడు ఎంపీటీసీ కుంచే మధు తో సానుకూలంగా మాట్లాడుతూ వెంటనే స్పందించిన ఏ ఈ వెంటనే స్తంభాలు మార్చించి ఎటువంటి అవాంతరాలు లేకుండా చూస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో గ్రామ ప్రజలు టీడీపీ నాయకులు పల్లా రాంబాబు, కమిడి వెంకటరమణ (శ్రీను), పల్లా నాగరాజు, దారబాల నరసింహ మూర్తి(బుజ్జి), యాదగిరి నూకరాజు, పిట్టా నాగేశ్వరరావు, కమిడి బాబూరావు, వేంపాడు గ్రామ పంచాయతీ ఉప సర్పంచ్ అయినంపూడి అప్పల రాజు, కమ్మిళ శివరామకృష్ణంరాజు, కల్లెపల్లి పరహాలరాజు, వెంకటపతి రాజు తదితరులు పాల్గొన్నారు.

విష్ణుసహస్రనామ పారాయణ శిక్షణా తరగతులు

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): ఈ నెల 31 నుండి స్థానిక దేమునిగుమ్మం, శ్రీ వేంకటేశ్వరస్వామి దేవాలయంలో అన్నమాచార్య వాగ్గేయ పరదాయిని సంస్థ ఆధ్వర్యంలో కేశవరపు గోదాదేవి శిక్షణలో విష్ణుసహస్రనామం ఉచిత శిక్షణా తరగతులు ప్రారంభం అవుతాయి. ప్రతిరోజూ సాయంత్రం 4-30 నుండి 6 వరకు ఒక వారం రోజులు ఈ కార్యక్రమం జరుగుతుందనీ సంస్థ ఆధ్వనైజింగ్ కమిటీ సభ్యులు కాంత్రేగుల అరుణ, కుసుమంచి పద్మ, తిమ్మాపాకుని లక్ష్మి తెలియజేశారు. ఎంతో పవిత్రమైన ఈ విష్ణుసహస్రనామ

పారాయణ నేర్చుకొని తరించవలసిందిగా కోరారు.

సిఐటియు ఆవిర్భావ దినోత్సవం

పరవాడ, (విశాఖ సమాచారమ్): సిఐటియు ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పరవాడ ఫార్మాసిటీ లో మంగళవారం సిఐటియు జెండా ఆవిష్కరించారు.. ఈ సందర్భంగా సిఐటియూ జిల్లా ఉపాధ్యక్షుడు గని శెట్టి సత్యనారాయణ మాట్లాడుతూ 1970లో సిఐటియు ఏర్పడి నేటికి 53 సంవత్సరాలు అయింది నాటి నుండి నేటి వరకు ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలు నిరసిస్తూ కార్మికుల పక్షాన రాజీలేని పోరాటాలు చేసి కార్మిక హక్కుల రక్షణ కోసం నిరంతరం కృషి చేస్తుందని పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను నేడు కేంద్రంలో బిజెపి 44 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్ ల కింద మార్చి కార్మికులను మరింత బానిసలుగా యజమానులు కార్మికుల శ్రమ దోపిడీ చేసుకునేందుకు చట్టాలను మారుస్తున్నారు దీనికి వ్యతిరేకంగా అనేక పోరాటాలు నిర్వహిస్తున్నదని ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా, అచ్చుతాపురం ఎస్ ఇ జెడ్ కార్మికులకు ఆశ, అంగన్వాడి ఇతర అన్ని రంగాల కార్మికులకు కనీసం నెలకి 26,000 వేతనం ఇవ్వాలని, ఆటో, ముఠా, బిల్లింగు అసంఘటితంగా కార్మికులకు సమగ్ర చట్టం చేయాలని కోరారు సిఐటియు నాయకులు కర్రి పోతున్నాడు, కర్రి ఎంకు నాయుడు, పి చిన్నారావు, డీ దేముడు, కే ధర బాబు, ఏ రాజా, తదితరులు పాల్గొన్నారు.

బాత్‌రూమ్ సింక్‌లో మత్తు ఇంజక్షన్లు.. మిస్టరీగా యువతి మృతి!

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): అనకాపల్లి జిల్లా అచ్యుతపురంలో దారుణం చోటు చేసుకుంది. లాడ్జిలో మహాలక్ష్మి అనే యువతి అనుమానాస్పద మృతి చెందడంతో స్థానికంగా కలకలం రేపుతోంది. మహాలక్ష్మి శరీరంపై పలు చోట్ల కత్తిపోట్లు ఉండడం, ఘటనా స్థలంలో దొరికిన ఆధారాల బట్టి ఈ మృతి పలు అనుమానాలకు తావు తీస్తోంది. వివరాల ప్రకారం.. శ్రీనివాస్‌కుమార్ అచ్యుతాపురంలోని ఓ లాడ్జిలో రూం తీసుకుని అక్కడికి మహాలక్ష్మిని రప్పించారు. ఈ క్రమంలో ఇద్దరూ కత్తితో కోసుకున్న గాయాలతో కనిపించేసరికి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారని అనుకున్న లాడ్జి సిబ్బంది అప్రమత్తమై పోలీసులకు సమాచారం అందించారు.

యువతి అక్కడికక్కడే మృతి చెందగా యువకుడికి తీవ్ర గాయాలయ్యాయి. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు పోస్టుమార్టం నిమిత్తం యువతి మృతదేహాన్ని కేజీహెచ్ కు తరలించారు. అయితే, పథకం ప్రకారమే మహాలక్ష్మిని శ్రీనివాస్ హత్య చేశాడని, కేసు నుంచి తప్పించుకోవడానికే ఈ డ్రామా ఆడాడని మృతురాలి బంధువులు ఆరోపిస్తున్నారు. దీంతో యువతి మృతి మిస్టరీగా మారింది. పోలీసులు ఈ కేసును హత్య అనే కోణంలో దర్యాప్తు చేస్తున్నారు.

పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం వీరిద్దరూ ఇంటర్ నుంచి ప్రేమించుకుని కొద్ది నెలల క్రితం రిజిస్ట్రార్ కార్యాలయంలో పెళ్లి చేసుకున్నారు. అయితే కొన్ని కారణాలతో వీరివురూ దూరంగా ఉంటున్నారు. శ్రీనివాస్ మహాలక్ష్మితో మాట్లాడాలని చెప్పి లాడ్జికి రప్పించాడు. ఆ తర్వాత వారి మధ్య ఏం జరిగిందో గానీ యువతి మృతి చెందగా.. శ్రీనివాస్ కత్తి గాయలతో ఉన్నాడు. పోలీసులు జరిపిన తనిఖీలో లాడ్జి గదిలోని బాత్రూం సింక్‌లో మత్తు ఇంజక్షన్లు ఉండగా వాటిని స్వాధీనం చేసుకున్నారు.

అమెరికాలో భారత సంతతి యువకుడి కాల్చివేత

దేశం కాని దేశంలో భారత మూలాలు ఉన్న యువకుడ్ని గుర్తు తెలియని దుండగులు పొట్టన పెట్టుకున్నారు. గన్ కల్చర్ ఎక్కువగా ఉండే అమెరికాలో ఎలాంటి తప్పు చేయకున్నా పలువురు అమాయకులు బలి కావటం తెలిసిందే.

తాజా ఉదంతం కూడా ఈ కోవకు చెందినదే. అమెరికాలోని ఫిలడెల్ఫియాలో చోటు చేసుకున్న తాజా దారుణం భారత సంతతికి చెందిన 21 ఏళ్ల విద్యార్థి గుర్తు తెలియని వ్యక్తులు జరిపిన కాల్పుల్లో మరణించారు.

కేరళలోని కొల్లం జిల్లాకు చెందిన కుటుంబం 30 ఏళ్ల క్రితం అమెరికాకు వలస వెళ్లారు. అమెరికా కాలమానం ప్రకారం ఆదివారం రాత్రి బాధితుడు తాను పని చేస్తున్న స్టోర్ నుంచి బయటకు వచ్చి ఇంటికి వెళుతున్న క్రమంలో ఇద్దరు దుండగులు కాల్పులు జరిపినట్లుగా ఫిలీజా టైమ్స్ పేర్కొంది.

ఈ కాల్పుల్లో 21 ఏళ్ల భారత సంతతి యువకుడు ప్రాణాలు పోగొట్టుకున్నట్లుగా పేర్కొన్నారు. అతన్ని జాడో చాకోగా పోలీసులు గుర్తించారు.

దొంగతనానికి పాల్పడేందుకు వచ్చిన ఇద్దరు దుండగులు విచక్షణారహితంగా జరిపిన కాల్పులకు జాడో చాకో బలయ్యాడు. అతని భౌతికాయానికి ఫిలడెల్ఫియాలోని మలంకర కాథలిక్ చర్చిలో అంతిమ సంస్కారాలు జరుగుతాయని చెబుతున్నారు.

గత నెలలో ఏపీకి చెందిన 24ఏళ్ల సతీశ్ వీర అనే విద్యార్థి సైతం ఇదే తీరులో గుర్తు తెలియని వ్యక్తుల కాల్పులకు బలయ్యాడు. అక్కడి ఫ్యూయల్ స్టేషన్ లో పని చేసే అతన్ని చోరీకి వచ్చిన దుండగులు కాల్చేయటం తెలిసిందే.

జిల్లా తెలుగు మహిళ ఆధ్వర్యంలో చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): తెలుగుదేశం పార్టీ అనకాపల్లి పార్లమెంటు కార్యాలయంలో జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు ఆదారి మంజు అధ్యక్షతన మంగళవారం జరిగిన కార్యక్రమంలో తెలుగుదేశం మహానాడులో ప్రకటించిన మేనిఫెస్టో లో మహిళలకు పెద్ద పీట వెయ్యడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ పార్టీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడుకు మహిళా నేతలు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా మంజు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ప్రకటించిన మేనిఫెస్టో చూసి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేతలలో గుబులు పుట్టిస్తుందని అన్నారు. వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం ప్రభుత్వం విజయ శంఖారావం పూరించడం ఖాయమని చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఏకం ఎక్కడం ఖాయమని ఆమె అన్నారు. సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న పార్లమెంట్ అధ్యక్షులు బుద్ధ నాగజడేశ్వరరావు మాట్లాడుతూ మహానాడులో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు ఎన్నికల మేనిఫెస్టోలో మహిళలకు పెద్దపీట వేశారని మహాశక్తి పథకం ద్వారా 18 సంవత్సరాలు వచ్చిన ఆడబిడ్డకు 59 సంవత్సరాల వరకు నెలకు 1500 రూపాయలు, మహిళలకు దీపం పథకం కింద ఏడాదికి మూడు సిలిండర్లు ప్రకటించారని,బస్సులో ప్రయాణం చేసే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ఏర్పాటు చేశారని అన్నారు. జిల్లా తెలుగు మహిళ ప్రధాన కార్యదర్శి సుకలా రమణమ్మ మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో చంద్రబాబు నాయుడు దీపం పథకం ప్రవేశపెట్టి డ్వాక్రా సంఘాలలో ప్రతి మహిళ కుటుంబానికి గ్యాస్ కనెక్షన్ ఇచ్చారని, మరలా ఇప్పుడు సంవత్సరానికి మూడు సిలిండర్లు ఉచితంగా ఇస్తామని ప్రకటించి మహిళలను ఆదుకుంటున్నారని రమణమ్మ అన్నారు. ఈ సమావేశంలో కోటా నీలవేణి చోడవరం నియోజవర్గం తెలుగు మహిళా ఇన్చార్జ్ రేబాక మాలతి జిల్లా కార్యనిర్వహణ కార్యదర్శి రేబాక మాలతి రాంబిల్లి మండలం మహిళా అధ్యక్షురాలు, కొణతాల రత్నకుమారి రాష్ట్ర తెలుగు మహిళా ఉపాధ్యక్షురాలు కాయల ప్రసన్న లక్ష్మి జిల్లా తెలుగు మహిళా ఉపాధ్యక్షులు బీకెట్టి హేమ జిల్లా తెలుగు మహిళా కార్యనిర్వహణ కార్యదర్శి శంకర్ల పద్మలత విశాఖ అర్బన్ తెలుగు మహిళ ఉపాధ్యక్షురాలు, వేదుల సూర్య ప్రభ జిల్లా కార్యదర్శి తదితరులు పాల్గొన్న సమావేశం అనంతరం చంద్రబాబు నాయుడు గారు చిత్రపటానికి పాలాభిషేకం చేస్తూ.. సైకిల్ రావాలి, సైకో పోవాలి అనే నినాదాలు చేసారు.

గర్నికంలో గడపగడపకు మన ప్రభుత్వం

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): చోడవరం నియోజవర్గం రావికమతం మండలం గర్నికం గ్రామంలో జరిగిన గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో చోడవరం నియోజకవర్గం శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ తో కలిసి అనకాపల్లి పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ సత్యవతమ్మ పాల్గొన్నారు . ఈ సందర్భంగా ఎమ్మెల్యే , ఎంపీ గ్రామంలో గడపగడపకు వెళ్లి ప్రజలను కలుసుకొని ప్రభుత్వం అందిస్తున్న పథకాలు సక్రమంగాఅందుతున్నాయో లేదో తెలుసు కున్నారు. అనంతరం రాష్ట్ర ముఖ్య మంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పరిపాలన నేటితో నాలుగు సంవత్సరాలు నిండిన నేపథ్యంలో వైఎస్ఆర్సిపి, సర్పంచ్, ఎంపీపీ, జడ్పీటీసీ, ఎంపీటీసీ, మండల ముఖ్యనాయకులు మరియు గ్రామ ప్రజల సమక్షంలో ఎమ్మెల్యే ధర్మశ్రీ ఎంపీ సత్యవతి,కేక్ కట్ చేసి అందరికీ పంచారు. ఈ కార్యక్రమం లో అనకాపల్లి జిల్లా వైఎస్సార్సీపీ గ్రీవెన్స్ సెల్ అధ్యక్షులు డాక్టర్ కాండ్రేగుల విష్ణుమూర్తి , గ్రామ సర్పంచ్ కే గంగరాజు , వైఎస్ఆర్సిపి పార్టీ ప్రెసిడెంట్ జగ్గారావు మాస్టర్ గారు, ఎంపీపీ పైడిరాజు , వైస్ ఎంపీపీ వెంకటరమణ , కోపరేటివ్ డైరెక్టర్ గుమ్మడి సత్యదేవ్ , మరియు రావికమతం మండలం వైఎస్ఆర్సిపి ముఖ్య నాయకులు,కార్యకర్తలు, అధిక సంఖ్యలో మహిళలు తదితరులు పాల్గొన్నారు.

లక్ష్మీదేవి పేట పై ఓవర్‌ని పూర్తి చేయకుంటే రాజీనామా చేయండి

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో స్థానిక లక్ష్మి దేవి పేట పై ఓవర్ నిర్మాణం కోసం 53.8కోట్లను మంజూరు చేసి పనులు ప్రారంభించడం జరిగిందని, వైకాపా ప్రభుత్వం అధికారంలోకి రాగానే పనులను నిలిపివేశారని మాజీ శాసనసభ్యులు నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జి పీలా గోవింద సత్యనారాయణ ఆరోపించారు.మంత్రి గుడివాడ అమర్నాథ్ వైఫల్యం వల్లే లక్ష్మి దేవి పేట పనులు నిలిచిపోయాయని అన్నారు.మంత్రి గుడివాడ అమర్నాథ్ పాలనలో అనకాపల్లిలో అభివృద్ధి కుంటుపడిందని చెప్పడానికి లక్ష్మి దేవి పేట ఆర్‌ఓబి నిదర్శనం అని అన్నారు. టీడీపి అధికారంలోకి రాగానే పూర్తిచేస్తామని అని అన్నారు. మంగళవారం అనకాపల్లి పట్టణంలో లక్ష్మి దేవి పేట ఆర్‌ఓబి పై ఓవర్ పై మంత్రి అమర్నాథ్‌కు మాజీ ఎమ్మెల్యే గోవింద సెల్ఫీ ఛాలెంజ్ విసిరారు. పై ఓవర్ నిర్మాణం పూర్తి చేయకపోతే మంత్రి గుడివాడ అమర్నాథ్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.ప్యాకేజలపై ఉన్న శ్రద్ధ నియోజకవర్గ అభివృద్ధి పై ఉండడం లేదని ఆరోపించారు. మంత్రి గుడివాడ అమర్నాథ్ కు చిత్తశుద్ధి ఉంటే సెల్ఫీ ఛాలెంజ్ ను స్వీకరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్ సి సెల్ ప్రధాన కార్యదర్శి నబ్బవరపు గణేష్, యాండ్ర రామకృష్ణ,సిమిది రామకృష్ణ, టీఎన్ఎస్ఎఫ్ నేత పిట్ల హరీష్, భాను చంద్ర అఖిల్, తదితరులు పాల్గొన్నారు.

మైక్రో ఇరిగేషన్ ఇంజనీర్స్ కు బిందు సేద్యంపై ఒకరోజు శిక్షణ కార్యక్రమం

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): జిల్లా ఉద్యాన వనశాఖ అధికారి కార్యాలయం నందు ఏ.పి.ఎం.ఐపి ఇంజనీర్స్ మరియు ఎం.ఐ కంపెనీ ఇంజనీర్స్ కు బిందు సేద్యంపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమములో ముఖ్య అతిథిగా ఏ.పి.ఎం.ఐపి, ఓ.ఎస్.డి (టెక్నికల్) వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. విశాఖపట్నం, అనకాపల్లి, అల్లూరి సీతారామ రాజు, విజయనగరం, పార్వతీపురం మన్యం మరియు శ్రీకాకుళం జిల్లాలకు సంబందించిన మైక్రో ఇరిగేషన్ ఇంజనీర్స్‌కు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమములో భాగంగా మాట్లాడుతూ లబ్ధిదారుల ఎంపిక, రిజిస్ట్రేషన్, పి.ఐ.ఆర్, ఫీల్డ్ సర్వే, బి.ఎం.ఎస్, బి.ఓ.క్యు, డిజైన్, సబ్సిడీ లెక్కింపు, రైతువాటా నిర్ధారణ, ట్రెంచ్ కట్టింగ్, పరికరాల సరఫరా, ఇన్‌స్టలేషన్, ట్రయిల్ రన్ నిర్వహించటం మరియు ఫైనల్ ఇన్స్పెక్షన్ వరకు చేపట్టవలసిన విధానం మరియు తీసుకోవలసిన జాగ్రత్తలు పై అవగాహన మౌఖికంగా మరియు దృశ్య రూపం ద్వారా సూచించారు. ఇందులో భాగంగా బిందు సేద్య పరికరాలు అమర్చిన తరువాత సిస్టం నిర్వహణ మరియు ఎరువులు వినియోగించే విధానం (ఫెర్టిగేషన్) పంటకు కావలసిన నీరు మరియు ఇతర అంశాలపై కులంకుశంగా వివరించారు. అదే విధంగా పై సూచించిన విషయాలన్నిటిపై మైక్రో ఇరిగేషన్ ఇంజనీర్స్ ద్వారా అడిగిన సందేహాలను నివృద్ధి చేసారు. ఈ కార్యక్రమములో ఆరు జిల్లాలకు సంబందించిన ఏ.పి.ఎం.ఐపి, పథక సంచాలకులు కూడా హాజరుఅయ్యారు.

సమ్మర్ క్యాంపులో డైట్ పంపిణీ

కలెక్టరేట్, (విశాఖ సమాచారమ్): మంగళవారం నెహ్రూ నగర్ కాలని జిమ్ పార్క్ నందు సమ్మర్ క్యాంప్‌లో 28 వార్డు వైయస్సార్ పార్టి ఇన్‌చార్జ్ పళ్ళ దుర్గారావు మరియు త్రీ టౌన్ ఎస్సై డిక్కల రాము బిస్కెట్‌కాహారాన్ని అందజేశారు.

ఈ కార్యక్రమంలో పాల్గొని పిల్లలు ప్రతిరోజు ఉదయమే లేచి వ్యాయామం చేయుట వల్ల వారి శారీరక ఆరోగ్యం పెంచే విధంగా ఉంటుందని ఇలా చేయటం వల్ల మానసికంగా కూడా ఆరోగ్యంగా ఉంటారని, జ్ఞాపకశక్తి బాగా పెరుగుతుందని, ఇలా సమ్మర్ క్యాంపులోనే కాకుండా ప్రతిరోజు ఉదయం పూట వ్యాయామం చేయడం వల్ల వాళ్ళు ఆరోగ్యంగా ఉంటారని సూచనలు ఇచ్చారు. అనంతరం వీరిచేతుల మీదుగా సమ్మర్ క్యాంపు డైట్ పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో క్యాంపు స్పెషల్ ఆఫీసర్ వరప్రసాద్, ఎడ్మిన్ బి ముఖేష్, ఎఎన్ఎం సైకాలజిస్ట్ గీతా, వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ సెక్రటరీ హెచ్ నాగమణి, మురళి నెహ్రూ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ రాంబో కిక్ బాక్సింగ్ అసోసియేషన్ కోచ్ రాంబో కనకరాజు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

జార్జ్ క్లబ్ లో జూన్ 2,3, 4 తేదీలలో ఉభయ తెలుగు రాష్ట్రాల ఆహ్వాన నాటికలు



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): స్థానిక జార్జ్ క్లబ్ లో ఉభయ తెలుగు రాష్ట్రాల ఆహ్వాన నాటికల ప్రదర్శన జూన్ 2, 3, 4 తేదీల్లో నిర్వహిస్తున్నామని క్లబ్ అధ్యక్షులు బుద్ధ కాశి వెత్తేశ్వరరావు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జార్జ్ క్లబ్, వై కే నాగేశ్వరరావు నాటక కళాపరిషత్, అది లీల ఫౌండేషన్ వారి సంయుక్త ఆధ్వర్యంలో జార్జ్ క్లబ్ ఆవరణలో ఉన్న కొణతాల వెంకట నారాయణమ్మ ఓపెన్ ఎయిర్ థియేటర్లో నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు. ఈ నాటికలలో తొలి ప్రదర్శన జూన్ 2వతేది శుక్రవారం 6.30 ని. విజయవాడ వారి యంగ్ మేన్ థియేటర్ ఆర్ట్స్ ప్రదర్శించు .."ఓ క్రైమ్ కథ" అనంతరం విశాఖపట్నం వారి తెలుగు కళా సమితి ప్రదర్శించు" "నిశ్శబ్దమా నీ ఖరీదెంత" ప్రదర్శితమవుతాయన్నారు అదేవిధంగా 3వ తేది సాయంత్రం హైదరాబాద్ వారి కళాంజలి ప్రదర్శించు "రైతే రాజు", అనంతరం గుంటూరు వారి అభినయ ఆర్ట్స్ ప్రదర్శించు "అతీతం" ఉంటాయన్నారు. 4వ తేది ఆదివారం సాయంత్రం గుంటూరు వారి అమృతలహరి థియేటర్ ఆర్ట్స్ ప్రదర్శించు "నాన్న నేనొచ్చేస్తా" తరువాత చిలకలూరి పేట వారి అమేచ్యూర్ డ్రమెటిక్ అసోసియేషన్ ప్రదర్శించు " ఆలీతో సరదాగా" హాస్య నాటిక ప్రదర్శించబడతాయని తెలిపారు. ఈ మూడు రోజులు కళాభిమానులు, కళాకారులు, పెద్దలు,పిన్నలు అందరూ విచ్చేసి ఈ అరు నాటికలను తిలకించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జార్జ్ క్లబ్ పాలక వర్గం, సభ్యులు తరపున కోరుతున్నామని తెలియజేశారు.

అంగన్వాడీ కేంద్రాలను పునరుద్ధరించండి

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): అనకాపల్లి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మంగళవారం ఎంపీడీవో అధ్యక్షతన గ్రామాల్లో జరిగే అభివృద్ధి పనుల మీద సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అనకాపల్లిమండల ప్రజా పరిషత్ అధ్యక్షులు గొర్లి సూరిబాబు హాజరయ్యారు. సమావేశంలో ఎంపీపీ సూరిబాబు మాట్లాడుతూ ప్రతి గ్రామంలో అంగన్వాడి కేంద్రాలు ఏర్పాటుచేసి నిరుపయోగంగా ఉన్న సెంటర్లను ఉపయోగంలోకి తేవాలనీ వాటికి ఏమైనా పనులకు అవసరమైతే మండల ప్రజా పరిషత్ నుండి నిధులు మంజూరు చేస్తానని చెప్పారు. గ్రామాల్లో జగనన్న కాలనీలకు సంబంధించి పలు సమస్యలను సర్పంచులు ఎంపీలు దృష్టి కి తేగా వెంటనే సమస్యలను పరిష్కరించాలని సంబంధిత అధికారులకు సూచించారు. సొంత స్థలం ఉండి ఇల్లు కట్టుకునే వారికి ఎల్పీసీలు త్వరగా అందించాలని చెప్పారు. ప్రతి గ్రామ సర్పంచులు, ఎంపీటీసీలు గ్రామ పంచాయతీ అభివృద్ధిలో భాగ స్వామ్యం అవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ బీమిశెట్టి వరాహ సత్యవతి , జిల్లా పరిషత్ కోఆప్షన్ సభ్యులు పెతకంశెట్టి జోసెఫ్ , వైస్ ఎంపీపీలు అయిత ఆనందరాము,వెల్లూరి చంద్రశేఖర్, ఎంపీడీవో కే ధర్మారావు, డి.ఈ.వేణుగోపాల్, మండల స్థాయి అధికారులు, గ్రామసర్పంచులు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు

బాలాజీ మందిర నిర్మాణం భూమిపూజకు మహా సీఎంను ఆహ్వానించిన టీటీడీ

ప్రపంచంలోనే అత్యంత సంపన్న దేవాలయం తిరుమల తిరుపతి దేవస్థానం ట్రస్ట్ ముంబైలో తిరుపతి బాలాజీ ఆలయ ప్రతిరూపాన్ని నిర్మించాలని నిర్ణయించింది. ఈ బాలాజీ ఆలయ నిర్మాణం కోసం జూన్ 7వ తేదీన భూమిపూజ చేయనున్నారు. భూమి పూజ కోసం మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఏక్ నాథ్ షిండేను టీటీడీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి, ఈవో ధర్మారెడ్డి కలిసి ఆహ్వానించారు.

నవీ ముంబైలోని ఉల్వే నోడ్ సెక్టార్ 12లో పది ఎకరాల భూమిని ఏప్రిల్ 2022లో టీటీడీకి కేటాయించింది మహా ప్రభుత్వం. ఇక్కడ బాలాజీ ఆలయ నిర్మాణం కోసం భూమిని ఇచ్చింది. ఉల్వే సమీపంలో టీటీడీకి కేటాయించిన భూమి.. నవీ ముంబైలో రానున్న అంతర్జాతీయ విమానాశ్రయానికి సమీపంలో ఉంది.

టీటీడీకి కేటాయించిన భూమి విలువ రూ.500 కోట్ల వరకు ఉంటుందని అంచనా. టీటీడీ ప్రకారం ముంబైలో కొత్త బాలాజీ ఆలయ నిర్మాణం దాతల సహకారంతో చేపడుతున్నారు. ఈ ఆలయం కోసం రూ.70 కోట్లు ఖర్చవుతాయని టీటీడీ అంచనా వేస్తోంది. జూన్ 7న ఆలయ భూమి పూజ కోసం టీటీడీ ట్రస్ట్ భారీ ఏర్పాట్లు చేస్తోంది.

అనాథ పిల్లల కోసం.. సోనూసూద్ ఇంటర్నేషనల్ స్కూల్

కొవిడ్ సమయంలో ఎంతోమందికి అవసరహస్తం ఇచ్చి ఆదుకున్న సోనూసూద్ మరోసారి తన గొప్ప మనసు చాటుకున్నారు. ఇంటర్నెట్ డెస్క్: కరోనా సమయంలో వేల మందికి సాయం చేసి రియల్ హీరో అనిపించుకున్నారు నటుడు సోనూసూద్. ఆ తర్వాత అవసరం అని ఎవరు పోస్ట్ పెట్టిన వారి వివరాలు కనుకొని ఎంతోమందికి సాయం చేశాడు. ఆయన నుంచి సాయం పొందిన వారు ఏళంగా గుడి కట్టి ఆయనపై అభిమానాన్ని చూపుతున్నారు. తాజాగా సోనూసూద్ మరోసారి తన దాతృత్వాన్ని చాటుకున్నారు. అనాథ పిల్లలకు సాయం చేయడానికి ముందుకొచ్చారు.

సోనూసూదుకు దేశవ్యాప్తంగా అభిమానులు ఉన్న సంగతి తెలిసిందే. వారంతా ఆయన పేరుతో పలు సేవా కార్యక్రమాలు చేస్తున్నారు. బిహార్కు చెందిన ఓ యువకుడు సోనూసూద్ ఉన్న అభిమానంతో అనాథ పిల్లల కోసం ఓ ఇంటర్నేషనల్ స్కూల్ ప్రారంభించాడు. ఇప్పటికే అందులో 100 మంది పిల్లలు ఉన్నారు. ఈ విషయం తెలుసుకున్న సోనూసూద్ అక్కడికి వెళ్లి ఆ యువకుడితో మాట్లాడారు. ఆయనతో చర్చించిన తర్వాత.. పిల్లలకు మెరుగైన వసతి, విద్య, ఆహారం అందించడానికి కావాల్సిన సాయం చేశారు. అంతేకాదు ఆ పిల్లల కోసం కొత్తగా స్కూల్ బిల్డింగ్పు కూడా కట్టిస్తానని హామీ ఇచ్చారు. ఇకపై ఆ పిల్లల బాధ్యతలో తాను కూడా భాగమవుతానని పేర్కొన్నారు. దానికి సంబంధించిన ఫొటోలను తన ట్విటర్లో షేర్ చేశారు. ప్రస్తుతం ఈ ఫొటోలు వైరలవుతుండగా సోనూసూర్పై నెటిజన్లు, ప్రముఖులు ప్రశంసలు కురిపిస్తున్నారు. 'గొప్ప మనసు చాటుకున్నారు.

విశాఖ సమాచారమ్
ప్రతులకు, ప్రకటనలకు
సెల్: 9393949345
8247526179

వైసిపి విజయోత్సవ వేడుకలు

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): వైయస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి గా ప్రమాణ స్వీకారం చేసి వాలుగేళ్ల యిన సందర్భాన్ని పురస్కరించుకొని స్థానిక రింగ్ రోడ్ లో ఉన్న వైసీపీ కార్యాలయంలో వైసిపి నాయకులు విజయోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా జై జగన్, జై అమర్నాథ్ అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కేకును వైసీపీ రాష్ట్ర కార్యదర్శి దంతులూరి దిలీప్ కుమార్ కట్ చేసి ఎంపీపీ గొర్లి సూరిబాబు, పార్టీ జిల్లా అధికార ప్రతినిధి మల్ల బుల్లి బాబు, దంతులూరి శ్రీధర్ రాజు, జాజుల రమేష్, కొణతాల మురళీకృష్ణ తదితరులకు తినిపించారు. ఈ సందర్భంగా దిలీప్ కుమార్ మాట్లాడుతూ ఇది శుభ పరిణామం అని, వచ్చే ఎన్నికల్లో కూడా వైసిపి విజకేతనం ఎగరవేస్తుందని, ముఖ్యమంత్రిగా తిరిగి జగన్మోహన్ రెడ్డి అధికార పగ్గాలు చేపడతారని చెప్పారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు కలగాగున్నయ్య నాయుడు, అళ్ల నాగేశ్వరరావు, మలసాల కిషోర్, మహిళా నేతలు రత్నకుమారి, సర్పంచులు ,ఎంపీటీసీలు పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

అనకాపల్లిలో వైసిపి జనసేన మధ్య పోస్టర్ల రగడ

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): అనకాపల్లిలో జనసేన వైసిపి పార్టీల మధ్య మంగళవారం పోస్టర్ల రగడ జరిగింది. జనసేనాని పవన్ కళ్యాణ్ ని కించపరిచే విధంగా వైసీపీ మంత్రి గుడివాడ అమర్నాథ్ ఏర్పాటు చేయించిన పోస్టర్లను వెంటనే తొలగించాలని జనసేన పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి, అనకాపల్లి నియోజకవర్గ ఇన్చార్జ్ పరుచూరి భాస్కరరావు ఆధ్వర్యంలో నియోజకవర్గ జనసైనికులు అనకాపల్లి హైవే పూడిమడక రోడ్డు జంక్షన్ వద్ద రాస్తారోకో నిర్వహించి నిరసన తెలిపారు. విషయం తెలుసుకున్న పోలీసు అధికారులు వెంటనే సంఘటన స్థలానికి వచ్చి జీవీఎంసీ అధికారులను పిలిపించి పోస్టర్లను తొలగింప చేశారు.

అనంతరం స్థానిక నాలుగు రోడ్ల జంక్షన్లో ఆంధ్ర రాష్ట్ర ప్రజలను బ్రహ్మ రాక్షసుడు నుండి అనకాపల్లి ప్రజలను పిల్ల రాక్షసుడి నుండి కాపాడేందుకు జరిగే యుద్ధం అనే నినాదంతో భారీ హోర్డింగ్ ఏర్పాటు చేశారు. 24 గంటల్లో అనకాపల్లి నియోజకవర్గ పరిధిలో వైసీపీ ఏర్పాటు చేసిన పోస్టర్లను తొలగించకపోతే జనసేన పార్టీ ఆధ్వర్యంలో నియోజకవర్గ స్థాయిలో ప్రతిచోట హోర్డింగులు ఏర్పాటు చేస్తామని భాస్కరరావు హెచ్చరించారు. ఈ సందర్భంగా జీవీఎంసీ అధికారులు పోలీసుల సమన్వయ జటిలం కాకుండా ఇరు పార్టీలు ఏర్పాటు చేసిన పోస్టర్లను తొలగించడం ప్రారంభించారు.

చౌక తయారీలో ఇండియా నెం. 1

కొన్నాళ్ల క్రితం చైనాలో జనాభా ఎక్కువగా ఉండటంతో పాటు అనేక కారణాల వల్ల వస్తువుల తయారీ అనేది అక్కడ చాలా తక్కువ ఖర్చుకు తయారు అయ్యే మౌళిక వసతులు ఉండేవి. కానీ ఇప్పుడు పరిస్థితి మారింది. చైనాలో పని చేసే వారి సంఖ్య తగ్గుతోంది. అంతే కాకుండా తక్కువ పారితోషికంకు పని చేసే వారు కూడా చాలా తక్కువ మంది ఉన్నారు.

చిన్న పనికి కూడా అక్కడ వర్కర్లు పెద్ద మొత్తంలో పారితోషికంను డిమాండ్ చేస్తున్నారు. ఇక సాంకేతిక పరిజ్ఞానం ఉన్నవారు భారీ మొత్తంలో డిమాండ్ చేస్తున్న నేపథ్యంలో కాస్ట్ ఆఫ్ మేకింగ్ చైనాలో భారీగా పెరిగింది. తాజాగా వరల్డ్ ఆఫ్ స్టాటిస్టిక్స్ సంస్థ సోషల్ మీడియా ద్వారా తెలియజేసింది.

ప్రపంచ వ్యాప్తంగా 50 దేశాల జాబితాను సదరు సంస్థ విడుదల చేయడం జరిగింది. ప్రపంచవ్యాప్తంగా తయారీ లో ఖర్చు తక్కువ అయ్యేది ఇండియాలో అంటూ సదరు సంస్థ పేర్కొంది. తక్కువ పారితోషికం కు పని చేసే వారు చాలా మంది ఇండియాలో ఉన్నారు. అంతే కాకుండా మౌలిక వసతులు కూడా ఇండియాలో భారీగా ఉన్నాయి.

ఒకప్పుడు చైనాలో ఏ వస్తువు అయినా చాలా తక్కువ రేటుకు అయ్యేది. కానీ ఇప్పుడు మేక్ ఇన్ ఇండియా పోగ్రాం కారణంగా కూడా ఈ జాబితాలో ఇండియా మొదటి స్థానంకు వచ్చి ఉంటుంది అంటూ కొందరు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

వేలాది వస్తువులను ప్రపంచంలో అత్యంత చౌకగా ఇండియాలో తయారు చేసే అవకాశం ఉండని వరల్డ్ ఆఫ్ స్టాటిస్టిక్స్ సంస్థ పేర్కొంది. ప్రపంచంలోనే వస్తువులను చౌకగా తయారు చేసే దేశాల జాబితాలో ఇండియా నెం.1 గా ఉండగా చైనా రెండవ స్థానంలో నిలిచింది. వియత్నాం లో కూడా చౌకగా వస్తువుల తయారీ జరుగుతుందట.

దాంతో మూడవ స్థానంలో వియత్నాం దేశం నిలిచింది. 50 దేశాల జాబితాలో సెర్బియా 49వ స్థానంలో మరియు బెలారస్ 50 స్థానంలో ఉన్నాయి. ముందు ముందు ఇండియా మరింత చౌకగా ప్రపంచానికి వస్తువులు ఇచ్చే మౌలిక సామర్థ్యం ను పెంచుకోవడం మాత్రమే కాకుండా రాబోయే పది పదిహేను సంవత్సరాల్లో మ్యాన్ పవర్ కూడా భారీగా పెరుగుతున్నట్లుగా నిపుణులు చెబుతున్నారు.

ఇన్వెస్టిట్యూర్ వేడుక సందర్భంగా సాహసి, విశిష్ట సేవా పతకాలను అందించనున్న నావికాదళాధిపతి

విజయవాడ, (పీఐబీ): సాహస చర్యలను, నాయకత్వం, వృత్తిపరమైన విజయాలను, ఉన్నత స్థాయి సేవలను అందించిన నావికాదళ సిబ్బందిని సత్కరించేందుకు 31 మే 2023న విశాఖపట్నం నావల్ బేస్లో నావికాదళ ఇన్వెస్టిట్యూర్ సెరిమనీ - 2023ను నిర్వహించనున్నారు. చీఫ్ ఆఫ్ ది నావల్ స్టాఫ్ (సిఎన్ఎస్- నావికాదళాధిపతి) అడ్మిరల్ ఆర్. హరికుమార్ భారత రాష్ట్రపతి తరఫున అవార్డు గ్రహీతలకు సాహస, విశిష్ట సేవా అవార్డులను ప్రదానం చేయనున్నారు.

ఈ నావల్ ఇన్వెస్టిట్యూర్ సెర్మనీని సాయంత్రంపూట నిర్వహించడం ఇదే తొలిసారి.

ఈ వేడుక సందర్భంగా రెండు నవ్ సేనా పతకాలను (సాహసం), 13 నవ సేవా పతకాలను (విధి పట్ల అంకితభావం), 16 విశిష్ట సేవా పతకాలను, రెండు జీవన రక్షక్ పదక్ సహా 33 అవార్డులను అందచేయనున్నారు.

అయుధాల మెరుగదల, ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్ రంగాలలో అగ్రగామి పరిశోధన చేసిన వారికి లెఫ్టినెంట్ వికె జైన్ మెమొరియల్ స్వర్ణ పతకం, విమాన భద్రతను ప్రోత్సహించినందుకు కెప్టెన్ రవి ధర్ మెమొరియల్ స్వర్ణ పతకాన్ని కూడా సిఎన్ఎస్ అందచేస్తారు.

కార్యాచరణ యూనిట్లకు, తీర యూనిట్లకు యూనిట్ సైటేషన్లను (ఉల్లేఖనాలను) కూడా అందచేస్తారు.

వేడుక ప్రత్యేక కవాతుతో ప్రారంభం అవుతుంది. ఈ కవాతును భారతీయ నావికాదళానికి చెందిన పలువురు సీనియర్ అధికారులతో కలిసి అవార్డు గ్రహీత జీవిత భాగస్వాములు, కుటుంబ సభ్యులు వీక్షిస్తారు.

ఎన్ఎస్ఎస్ 'IN Youtube' ఛానెల్ (భారతీయ నావికాదళ ఛానెల్) ద్వారా 31 మే 2023న సాయంత్రం 5.00 గంటల నుంచి ప్రత్యక్ష ప్రసారం చేయనున్నారు.

ఆగరబత్తుల తయారీపై ఒకరోజు శిక్షణ వర్క్షాప్‌ను నిర్వహించిన సిఎస్ఐఆర్-ఎన్ఐఎస్సిపిఆర్ మీలయి విభ

విజయవాడ, (పీఐబీ): సిఎస్ఐఆర్-నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ కమ్యూనికేషన్ అండ్ పాలసీ రీసెర్చ్ (సిఎస్ఐఆర్-ఎన్ఐఎస్సిపిఆర్) ఉన్నత్ భారత్ అభియాన్ (యూబిఎ) మరియు విజ్ఞాన భారతి (విభ) సహకారంతో 25 మే 2023న ఉత్తరాఖండ్ రాష్ట్రం హరిద్వార్‌లోని పిల్లి పడవ్ గ్రామం గైండిఖాతా క్లస్టర్‌లోని గ్రామ పంచాయతీ భవన్‌లో అగరబత్తుల తయారీపై ఒకరోజు శిక్షణ వర్క్‌షాప్ నిర్వహించింది.

లక్నోలోని సిఎస్ఐఆర్-సెంట్రల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడిసినల్ అండ్ అరోమాటిక్ ప్లాంట్స్ (సిఎస్ఐఆర్-సిఎంఎపి) అభివృద్ధి చేసిన అగరబత్తిల తయారీ సాంకేతికత (తెలుసుకోవడం)పై రైతులకు మరియు మహిళలకు శిక్షణ ఇవ్వడం మరియు ప్రోత్సహించడం లక్ష్యంగా ఈ వర్క్‌షాప్ జరిగింది. వర్క్‌షాప్‌లో 120 మందికి పైగా మహిళలు పాల్గొన్నారు. యూబిఎ నెట్‌వర్క్ స్థానిక కోఆర్డినేటర్ శ్రీమతి మీనాక్షి చౌదరి స్వాగత ప్రసంగంతో కార్యక్రమం ప్రారంభమైంది. సిఎస్ఐఆర్-ఎన్ఐఎస్సిపిఆర్ సీనియర్ ప్రిన్సిపల్ సైంటిస్ట్ డాక్టర్ యోగేష్ సుమన్ ప్రేక్షకులకు సమాచారం అందించారు. సిఎస్ఐఆర్ టెక్నాలజీలను ఉపయోగించడం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో జీవనోపాధిని సృష్టించేందుకు ఈ సంస్థల సంయుక్తంగా చేస్తున్న ప్రయత్నాల ప్రాముఖ్యత గురించి ఆయన చర్చించారు.

అగరబత్తుల తయారీ వర్క్‌షాప్‌లో పాల్గొన్న మహిళలను ఉద్దేశించి ప్రసంగిస్తున్న సిఎస్ఐఆర్-ఎన్ఐఎస్సిపిఆర్ శాస్త్రవేత్త డాక్టర్ యోగేష్ సుమన్, సిఎస్ఐఆర్-ఎన్ఐఎస్సిపిఆర్ డైరెక్టర్ ప్రొఫెసర్. రంజన అగర్వాల్ ఆన్‌లైన్ విధానంలో ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అగరబత్తుల తయారీ సాంకేతికత ప్రాముఖ్యత గురించి ప్రేక్షకులకు వివరించారు. మరియు మహారాష్ట్రలోని పిర్జీ సదుపాయంలో జీవనోపాధిలో సృష్టించిన వ్యత్యాసాన్ని వివరించారు. ముఖ్యంగా మహిళ జీవితాల్లో, జీవనోపాధిలో ఈ కిక్కాలజీ తీసుకొచ్చిన మార్పుల గురించి ఆమె ప్రస్తావించారు. ఈ సాంకేతికత యొక్క పర్యావరణ ప్రాముఖ్యత గురించి మరియు స్థానిక పర్యావరణ వ్యవస్థను అభివృద్ధి చేయడం ద్వారా వృత్తాకార ఆర్థిక వ్యవస్థను రూపొందించడానికి ఇది ఎలా దోహదపడుతుందో ఆమె వివరించారు. అనంతరం జరిగిన సభలో యూబీఏ జాతీయ కోఆర్డినేటర్ ప్రొఫెసర్ వీరేంద్ర కుమార్ ఎలియ ప్రసంగించారు. ఉన్నత్ భారత్ అభియాన్ గురించి మరియు అది ఆత్మ నిర్భర్ భారతను రూపొందించే దిశగా ఎలా పురోగమిస్తోందో వివరించారు. గ్రామ ప్రధాన్ శశ్ రుంధ్వాల్ నిరుద్యోగం మరియు జీవనోపాధికి సంబంధించిన స్థానిక సమస్యల గురించి మరియు అటువంటి సాంకేతికతల జోక్యం వాటిని ఎలా పరిష్కరించగలదో ప్రస్తావించారు. ఇంత ఉపయోగకరమైన శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించినందుకు సిఎస్ఐఆర్-ఎన్ఐఎస్సిపిఆర్ మరియు యూబీఏ బృందాలకు కూడా ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

శిక్షణ సెషన్ సంగ్రహావలోకనం

శిక్షణా సమావేశాన్ని సిఎస్ఐఆర్-సిఎంఎపి నుండి టెక్నికల్ ఆఫీసర్ మనోజ్ యాదవ్ నిర్వహించారు. ఈ శిక్షణ పట్ల పాల్గొన్నవాళ్లు ఆసక్తిని కనబరిచారు. ఇది వారి చురుకైన భాగస్వామ్యం నుండి స్పష్టమైంది. మనోజ్ చాలా వివరణాత్మక ప్రదర్శనలో బ్రైసిలతో ఇంటరాక్ట్ అయ్యారు. ఈ క్రమంలో ఎదురయ్యే చిక్కుల గురించి మరియు వివిధ మార్గాల ద్వారా ముడిసరుకు యొక్క ఏర్పాట్ల గురించి చర్చించారు. ఈ సాంకేతిక స్వయంశక్తితో కూడుకున్నదని, గృహోపకరణాలను ఉపయోగించి అగరబత్తిని తయారు చేయవచ్చని ఆయన పేర్కొన్నారు.

ఉన్నత్ భారత్ అభియాన్ (యూబిఏ) మరియు విజ్ఞాన భారతి (విభ) సహకారంతో సిఎస్ఐఆర్-ఎన్ఐఎస్సిపిఆర్ ఇటువంటి శిక్షణా వర్క్‌షాప్‌ల శ్రేణిని నిర్వహిస్తాంది. ఈ కార్యక్రమాలు యూబిఏ నెట్‌వర్క్‌తో అనుబంధించబడిన గ్రామాల్లో జీవనోపాధి అవకాశాలను సృష్టించడంపై దృష్టి సారించాయి. సిఎస్ఐఆర్-ఎన్ఐఎస్సిపిఆర్ బృందానికి సీనియర్ ప్రిన్సిపల్ సైంటిస్ట్ డా. యోగేష్ సుమన్‌తో పాటు సీనియర్ సైంటిస్ట్ డా. శివ నారాయణ్ నిషాద్‌బీ డాక్టర్ వినాయక్, సీనియర్ సైంటిస్ట్ మరియు సిఎస్ఐఆర్-ఎన్ఐఎస్సిపిఆర్ శాస్త్రవేత్త శ్రీమతి మీటాలి భారతి నేతృత్వం వహిస్తారు.

హిందీ ఏక్ భారత్, శ్రేష్ఠ భారత్ లక్ష్యానికి చేరువ చేస్తుంది

విజయవాడ, (పీఐబీ): హిందీని ప్రోత్సహించి ఎక్కువగా వినియోగించడం వల్ల ప్రధానమంత్రి ఆశిస్తున్న ఏక్ భారత్, శ్రేష్ఠ భారత్ లక్ష్య సాధన దగ్గరవుతుంది." అని కేంద్ర రసాయనాలు, ఎరువుల శాఖ మంత్రి డాక్టర్ మన్సుఖ్ మాండవీయ అన్నారు. కేంద్ర రసాయనాలు, ఎరువుల మంత్రిత్వ శాఖ హిందీ సలహా కమిటీ సమావేశంలో మంత్రి పాల్గొని ప్రసంగించారు. హిందీ వినియోగాన్ని ఎక్కువ చేసి, హిందీలో కార్యకలాపాలు జరిగేలా చూసేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రతి మంత్రిత్వ శాఖలో హిందీ సలహా కమిటీని ఏర్పాటు చేసింది. ప్రతి ఏడాది రెండు సార్లు హిందీ సలహా కమిటీ సమావేశం అవుతుంది. మంత్రిత్వ శాఖ కార్యకలాపాల్లో హిందీ ని అధికార భాషగా ఉపయోగించడాన్ని ప్రోత్సహించడం, అమలును మరింత మెరుగుపరచడానికి విలువైన సిఫార్సులను అందించడం ప్రాథమిక లక్ష్యంగా .కమిటీ పనిచేస్తుంది.

కేంద్ర రసాయనాలు, ఎరువుల మంత్రిత్వ శాఖ హిందీ సలహా కమిటీ సమావేశంలో డాక్టర్ మాండవీయ హిందీ ప్రాధాన్యతపై జాతిపిత మహాత్మా గాంధీ చేసిన వ్యాఖ్యలు ప్రస్తావించారు. దేశం వేగంగా అభివృద్ధి సాధించడానికి జాతీయ స్థాయిలో హిందీ వినియోగం ఎక్కువగా ఉండాలని మహాత్మా గాంధీ సూచించారని డాక్టర్ మాండవీయ అన్నారు. మహాత్మా గాంధీని స్ఫూర్తిగా తీసుకుని రాజ్యాంగం లోని 351వ అధికరణంలో పొందుపరిచిన విధంగా కమిటీ భారతదేశ మిశ్రమ సంస్కృతిని ప్రతిబింబించే విధంగా హిందీ భావవ్యక్తీకరణ మాధ్యమంగా ప్రోత్సహించడానికి కృషి చేస్తున్నదని డాక్టర్ మాండవీయ అన్నారు.

అధికార కార్యకలాపాల్లో మంత్రిత్వ శాఖలు హిందీని ఉపయోగించక తప్పదని మంత్రి స్పష్టం చేశారు. ' హెూం వ్యవహారాల మంత్రిత్వ శాఖ అధికార భాషా శాఖ సూచించిన విధంగా హిందీ భాషను అధికారిక భాషగా అమలు చేయడానికి రసాయనాలు , ఎరువుల మంత్రిత్వ శాఖ సిద్ధంగా ఉంది. వార్షిక ప్రణాళికలో పొందుపరిచిన లక్ష్యాలు సాధించడానికి శాఖ చర్యలు అమలు చేస్తుంది.జాతీయ భావాన్ని ప్రతిబింబించే హిందీని జాతీయ, సాంస్కృతిక ఐక్యతకు చిహ్నంగా మంత్రిత్వ శాఖగుర్తించి గౌరవిస్తుంది' అని డాక్టర్ మాండవీయ వివరించారు.

'ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం హిందీ వాడకం ఎక్కువ అయ్యేలా చూసేందుకు సంస్కరణలు, అమలు, పరివర్తన విధానాలను పటిష్టంగా అమలు చేస్తోంది. ప్రభుత్వం అమలు చేస్తున్న విధానాల వల్ల హిందీ వాడకం ఎక్కువ అయ్యింది. అంతర్జాతీయ వేదికల్లో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ హిందీలో ప్రసంగిస్తున్నారు.అన్ని భారతీయ భాషలతో అనుబంధం కలిగి నులువుగా ఉండే హిందీని ఎక్కువగా వాడాలి అని ప్రధానమంత్రి సూచిస్తున్నారు ' అని డాక్టర్ మన్సుఖ్ మాండవీయ అన్నారు.

హెూం మంత్రి, పార్లమెంటరీ అధికార భాషా కమిటీ ఛైర్పర్సన్ అయిన శ్రీ అమిత్ షా హిందీ వాడకం ఎక్కువ అయ్యేలా చూసేందుకు ముందుండి మార్గదర్శకత్వం వహిస్తున్నారని తెలిపిన డాక్టర్ మాండవీయ "శ్రీ అమిత్ షా స్వతహాగా హిందీ లో మంచి వక్త. హెూం శాఖలో హిందీ వాడకం ఎక్కువ అయ్యేలా కృషి చేస్తున్నారు" అన్నారు.

ప్రభుత్వ అధికార భాష విధానం సమర్థంగా, పటిష్టంగా అమలు జరిగేలా చూసేందుకు రసాయనాలు ,ఎరువుల మంత్రిత్వ శాఖ, మంత్రిత్వ శాఖ విభాగాలు, సంస్థలు , కార్యాలయాలలో పటిష్టమైన యంత్రాంగాలను ఏర్పాటు చేసింది. హిందీ వాడకాన్ని ఎక్కువ చేసినందుకు ప్రోత్సాహకంగా మంత్రిత్వ శాఖ విభాగాలు/కార్యాలయాలకు ప్రశంసా పత్రాలు /రాజ్‌భాషా షీల్డ్‌ను అందించారు.

హిందీ వాడకాన్నిఎక్కువ చేయడానికి అధికార భాష కమిటీ సమావేశం కీలకంగా ఉంటుందని మంత్రి అన్నారు. " కమిటీ సమావేశాల ద్వారా అధికారిక భాషా విధానాన్ని అమలు చేయడానికి దోహదపడే చర్యలు జరిగి, ప్రణాళిక సిద్ధం అవుతుంది. ప్రభుత్వ వ్యవహారాల్లో హిందీ వాడకం ఆత్మగౌరవానికి ప్రతీకగా ఉంటుంది. ఏక్ భారత్, శ్రేష్ఠ భారత్ లక్ష్యానికి చేరువ చేస్తుంది.' అని మాండవీయ అన్నారు.

ఈ కార్యక్రమంలో లోక్‌సభ సభ్యుడు భర్తృహరి మహతాబ్, రసాయనాలు , ఎరువుల శాఖ కార్యదర్శి అరుణ్ ఖరే, ఫార్మాస్యూటికల్స్ శాఖ కార్యదర్శి ఎస్ అపర్ణ , రసాయనాలు మరియు ఎరువుల మంత్రిత్వ శాఖకు చెందిన వివిధ సీనియర్ అధికారులు, ప్రముఖ పాత్రికేయులు, హిందీ పండితులు, హిందీ సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

సినీ -నటి -దర్శకురాలు- రాజేశ్వరికి

రఘుపతి వెంకయ్య నాయుడు జాతీయ పురస్కారం

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): విశాఖ నగరానికి చెందిన. సినీ నటి దర్శకురాలు అయిన. రాజేశ్వరికి. రఘుపతి వెంకయ్య నాయుడు జాతీయ పురస్కారము లభించింది. చిన్నారావు వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో.. న్యూఢిల్లీ ఆంధ్ర అసోసియేషన్ లో. పలు విభాగాల వారికి జాతీయ పురస్కారాల వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి . ఇన్కమ్ టాక్స్ కమిషనర్ ప్రీతాహరి. రవికుమార్ ఇన్కమ్ టాక్స్ ఆఫీసర్ నాగేశ్వరరావు. చేతుల మీదుగా ఈమెను దుస్సాలువులతో సత్కరించి.... అందమైన జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని ప్రీతా హరి మాట్లాడుతూ పలు విభాగాలలో సేవలు అందించిన వారికి సత్కరించడం ఆనందదాయకమని కొనియాడారు. సినిమా రంగంలో కూడా ఎంతోమంది స్త్రీమూర్తులు తమ తమ సేవలు అందించి పేరు ప్రఖ్యాతులు సంపాదించారని అన్నారు . దో మన చిన్నారావు మాట్లాడుతూ వారికి ఢిల్లీ రప్పించి సత్కరించడమే కాకుండా వారికి ఢిల్లీ టూర్ ఆగ్రా టూర్ తదితరుల ప్యాకేజీలు పెట్టామన్నారు. అవార్డు గ్రహీత రాజేశ్వరి మాట్లాడుతూ. పెద్దల సమక్షంలో ఇలాంటి పురస్కారం అందుకోవడం ఆనందదాయకమని అన్నారు. తన స్వీయ దర్శకత్వంలో నిర్మించిన. RAMYA...IPS ఐపీఎస్ సినిమా.. త్వరలో విడుదల కాబోతుంది తెలియజేశారు. ఇంకా ఈ పురస్కారాలు వేడుకలో. ఫిలిం డైరెక్టర్ నునీల్ కుమార్ తదితరులు పాల్గొని ప్రసంగించారు.

ఉద్యోగులారా ఏకంకండి : ఏపీజీఈఏ

నక్కపల్లి, (విశాఖ సమాచారమ్): నక్కపల్లి తాలూకా లో ఆంధ్రప్రదేశ్ గవర్నమెంట్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈరోజు రిలే నిరాహార దీక్ష నిర్వహించారు. వీరు ప్రధానంగా సిపిఎస్ ను రద్దు పరిచి పునరుదించాలని 12 తేదీనే జీతభత్యాలు చెల్లించేలా చట్టం చేయాలని 25 11 93 కంటే ముందు నియమితులైన ఎన్.ఎం.ఆర్ డైలీ వేజెస్ కంటిన్యూజెంట్ ఉద్యోగులను తక్షణమే రెగ్యులర్ చేయాలని అన్ని శాఖల్లో డీఎస్సీ ద్వారా నియమితులైన కాంటాక్ట్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని అవుట్సోర్సింగ్ ఉద్యోగులకు మెరుగైన జీతాలు ఇవ్వాలని 11వ పి.ఆర్.సి అమల్లో ప్రభుత్వం చేసుకున్న ఒప్పందాల్లో భాగంగా ఆర్థికపరమైన బకాయిలను డీఏ ఏరియాలను తక్షణమే విడుదల చేయాలని 12వ వేతన సవరణ సంఘం నియమించకుండానే ఉద్యోగ సంఘాలతో నేరుగా సంప్రదింపు జరిపి 12వ వేతన సవరణ చట్టం గావించాలని ఉద్యోగులు దాచుకున్న సొమ్ములకు జిపిఎఫ్ భద్రత కల్పించాలని పదవీ విరమణ గావించిన ఉద్యోగులకు రిటైర్మెంట్ రోజునే అన్ని ఆర్థిక ప్రయోజనాలను కల్పించాలని ఉద్యోగుల సమస్య ల పరిస్కారానికి ఎప్పటికప్పుడు జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ సమావేశపరిచి సమస్యలు చర్చించి పరిష్కరించాలని వీరు ప్రదానం గా డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమం లో నక్కపల్లి తాలూకా యూనిట్ అధ్యక్షులు యస్ వెంకటరావు కార్యదర్శి యూవి శ్రీనివాస్ ఎం నాగేశ్వరావు నరసింహ రావు రెవిన్యూ అధికారి కే చిట్టిబాబు తదితరులు అన్ని శాఖలా ప్రభుత్వం ఉద్యోగులు పాల్గొన్నారు.

FLAT for SALE

MVP colony, 1250/ 1160 SFT
2Flats for sale, 2BHK, 2years old,
Floring granite, cupboards, modular kitchen,car parking,lift, generator available. South/North. facing, UDS 40, For details contact
KADAMBARI consultancy services.
PSR Prabhu,
9063801556, 8977901556 (wats up number)

STAR Health and Allied Insurance Co. Ltd.
స్టార్ హెల్త్ అండ్ అల్లైడ్ ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్.
మీకు ఆరోగ్య బీమా ఉందా..?
DO YOU HAVE A HEALTH CARD..?
If not, its Available Here
M.Chandra Mouli
Health Insurance Specialist
8977899939

వికలాంగుల పెన్షన్ 6000 రూపాయలకు పెంచాలి

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): వికలాంగుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ వికలాంగుల హక్కుల పోరాట సమితి మిషన్ 50 టార్గెట్ 2024 పేరిట అర్టీసి కాంప్లెక్స్ గాంధీ బొమ్మ వద్ద వికలాంగుల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో మంగళవారం మహా ధర్నా కార్యక్రమం జరిగింది. వికలాంగులకు మూడువేల పెన్షన్ను 6000కు పెంచాలని, అంత్యోదయ రేషన్ కార్డులు ప్రతి వికలాంగునికి మంజూరు చేయాలని రాజ్యాధికారంలో వికలాంగులకు భాగస్వామ్యం కల్పించాలని 2016 వికలాంగులు చట్టం పూర్తిస్థాయిలో అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా నలుమూలల నుండి వికలాంగులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. మంద కృష్ణ మాదిగ ఈ ధర్నా కార్యక్రమానికి హాజరై వికలాంగుల ఆందోళనకు సంఘీభావం తెలిపారు. వికలాంగుల సమస్యల సాధన కోసం పోరాటం చేసేందుకు సమయం ఆసన్నమైందన్నారు. సమస్యలు పరిష్కరించే వరకు అవిశ్రాంతంగా పోరాటం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వికలాంగుల సంఘం జిల్లా నాయకులు రమేష్, శ్రీనివాసరావు, గంగరాజు, ఒమ్మి రామరాజు, మోహన్, తిరుపతి, గణపతి, రఘునాథ్ పండా, ఈశ్వరరావు, మల్లేశ్వరి, నాగమల్లి తదితరులు ఈ ధర్నా కార్యక్రమంలో పాల్గొన్నారు.

విశాఖ సమాచారమ్ కార్యాలయాన్ని సందర్శించిన మాధవీ గణపతి

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): వాసవ్య మహిళా మండలి ఎగ్జిక్యూటివ్ మెంబర్ శ్రీమతి మాధవీ గణపతి మంగళవారం విశాఖ సమాచారమ్ కార్యాలయాన్ని సందర్శించి నూతన ఎడిటర్ శిరీషను అభినందించారు. సామాజిక కార్యకర్త అయిన మాధవి మహిళలు మరియు బాలికలపై నేరాలకు సంబంధించిన ప్రతి అంశంపై కౌన్సిలింగ్ ఇచ్చి వారికి అండగా నిలుస్తున్నారు. ఎవరి వద్ద రూపాయి తీసుకోననీ, సమాజ సేవ, స్త్రీ సంరక్షణే ధ్యేయంగా తాను పనిచేస్తున్నానని అన్నారు. మాధవి తన సేవలకుగాను 2023లో మదర్ థెరిసా అవార్డును అందుకున్నారు.

WANTED
DISTRIBUTERS
Fitearly
A food supplement powder to drink with milk to regain Energy. Purely without sugar and Very Very Tasty.
IQ Up-HG
A food supplement for school and college going GIRLS to Improve Memory power, Growth, balance Harmones and keep ENERGYTIC.
IQ Up-HB
An interesting and tasty food supplement for school and college going boys to improve concentration on study, sports, memory, IQ, fitness and keeps always ENERGYTIC.
These Three products are manufactured by shri Akella Subrahmanya Sharma, M.D., Herbindo pvt.ltd. Hyderabad.
* Marketing and Business promotion Support is offered for Distributors.
Minimum Investment :
Rs. 25,000/- Only
Atractive profits and lagre Sales assured.
Contact : 9393949345
S.V.Rao, Visakhapatnam

Serve Your Kids
High Protein Rich Deit With
A2 COW PANEER
Offers At
10% DISCOUNT
Paneer Tikka
Paneer Butter Masala
Palak Paneer
Paneer Green Peas
BUY NOW
SWACHH MILLETS
NATURAL & ORGANIC GROCERY MART
MAIN ROAD
VISALAKSHINAGAR , VISAKHAPATNAM
PH : 9966683545 , 9966643545
www.swachhmillets.com

క్లాసిఫైడ్స్ ప్రకటనల కొరకు సంప్రదించండి
8186030813

Wanted Independent House
Madhurawada, kommadi, pm palem line lo individual house or villa purchase cheyutaku kavalenu. 200 -250 sq yards lo kavalenu. Budget 2 to 2.5 cr. Compound wall undali Car parking kuda undali. Please confirm me if anybody knows.
7989422831, 9652694110
my contact numbers

Looking for
Builder/Developer.
10 Acres land available for sale Near Ghatkesar, Only for out rate or Half Development half Out rate. 3.5 Cr Per Acre, Inside ORR, Conservative Zone, Clear Title, Suitable for Villas, Suitable for Layout,
Further details contact me 8147212488

పోల్యూషన్ సర్టిఫికేట్ లేని వాహనాల పై 51 కేసులు- 1 వాహనం సీజ్



కలెక్టరేట్, (విశాఖ సమాచారమ్): మిషన్ లైఫ్ కార్యక్రమంలో రవాణా కమిషనర్, ఆంధ్రప్రదేశ్ ఆదేశాల మేరకు పోల్యూషన్ సర్టిఫికేట్ లేని వాహనాల పై ప్రత్యేక తనిఖీలు నిర్వహించి, 51 కేసులు నమోదు మరియు ఒక వాహనం సీజు చేయడం జరిగింది.

మిషన్ లైఫ్ కార్యాక్రమంలో భాగంగా ఈ రోజు 30.05.2023 తేదీన ఎన్ ఏ.డి మరియు మద్దిలపాలెం జంక్షన్ వద్ద పోల్యూషన్ సర్టిఫికేట్ లేని వాహనాల పై ప్రత్యేక డ్రైవ్ నిర్వహించడం జరిగింది.

ఈ ప్రత్యేక తనిఖీలలో ఆర్.టి.ఓ ఐ వేణుగోపాల రావు, మోటారు వాహన తనిఖీ అధికారులు యం బుచ్చి రాజు, బి బాలాజీ రావు, రోహిమున్సిపా, కె శ్రీనివాస్ సత్యం నాయుడు సహాయక మోటారు వాహన తనిఖీదారులు పి శిరీష, మాధవి, పాల్గొన్నారు.

మిషన్ లైఫ్ కార్యక్రమంలో భాగంగా పొల్యూషన్ లేని వాహనాల పై ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి కేసులు నమోదు చేస్తామని తెలియజేశారు.

శ్రీరస్తు శుభమస్తు అవిఘ్నమస్తు
Regd. No. 47/1974
అఖిల భారతీయ బ్రాహ్మణ కలివెన నిత్యాన్నదాన సత్రం, శ్రీశైలం.
నూతన భవన సముదాయ ఆరంభ మహోత్సవం
శ్రీశ్రీశ్రీ పరమహంస పరివ్రాజకాచార్య కాంచీ కామకోటి పీఠాధీశులు
శ్రీ శంకర విజయేంద్ర సరస్వతీ మహాస్వామి వారు
మరియు
శ్రీశ్రీశ్రీ విశాఖ శారదా పీఠాధీశులు
శ్రీ స్వరూపానందేంద్ర మహా స్వామి వార్ల దివ్య ఆశీస్సులతో...
సుప్రసిద్ధ చాంద్రమాన శ్రీ శోభకృన్నామ సంవత్సర జ్యేష్ఠ శుద్ధ ఏకాదశీ చిత్తా నక్షత్రయుక్త మిథున లగ్న ధనుర్ముఖ నవాంశమందు (శ్రీశైల మహాక్షేత్రమునకు దేశాంతర సంస్కారము చేసి) అనగా సరియగు
తేది: 31.05.2023 ఉదయం 7.32 నిమిషములకు
దాతల సహకారముతో మాతనంగా నిర్మించిన భవన సముదాయమునకు 'గృహ ప్రవేశము' ముహూర్తము శుభ ప్రదము శోభన ప్రదము ధన ప్రదము.

ఆహ్వానించువారు
కార్యనిర్వాహక కమిటి
చైర్మన్. అడ్డాజలీ బోర్డు హెచ్. శ్రీనివాస రావు
గౌరవ అధ్యక్షులు కామరాజు నరేంద్ర
అధ్యక్షులు డా॥ యన్.ఆర్. శ్రీనివాస్
సెక్రటరీ డా॥ యన్. వేణుగోపాల్
ట్రెజరర్ జి. హరిహర రావు
వైస్ ప్రెసిడెంట్స్ కె. మాధవరావు, సి.హెచ్. మారుతి ప్రసన్న
జాయింట్ సెక్రటరీస్ కె. చిదంబర రావు, కె. రామకృష్ణ
ఇ.సి. మెంబర్స్
కె.వి. ప్రదీప్
యస్.వి. రావు
డా॥ పి. రఘు
యం. సుబ్రమణ్యం
వై. నీలలోహిత శాస్త్రి
హెచ్.కె. మనోహర రావు
కె. శివశంకర శర్మ
కె.వి. సతీష్ వర్మ
పి. హరిహరనాథ శర్మ
టి.వి. రమణ
వై. సుబ్రమణ్య కుమార్
"సర్వే జనాస్సుఖినో భవంతు" "అన్నదాత - సుఖీభవ"

VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : T.Sirisha , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16,Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345, 9346363839
Hyderabad : Cell : 9030841841, Kakinada : Cell: 7013118088, Simhachalam : Cell: 96660 15921, Paravaada : Cell: 77804 33919, Aarilova : Cell: 97050 51389, Cheedikaada : Cell: 97686 33999, Vsp City : 8186030813.